## అవసరమైనంత కాలం రిజర్వేషన్లను కొనసాగించాల్సిందే

**వాటికి ఆర్‌ఎస్ఎస్ వ్యతిరేకం కాదు: మోహన్ భగవత్**



రిజర్వేషన్లను తొలగించేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలు చేస్తున్నాయంటూ కాంగ్రెస్ చేస్తోన్న వాదన రాజకీయంగా దుమారం రేపుతోంది. ఈ ఆరోపణలకు రాష్ట్రీయ స్వయం సేవక్ చీఫ్ మోహన్ భగవత్ స్పందించారు. మిగతా 2లో..


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## వేగంగా వ్యాపిస్తున్న బర్డ్ ఫ్లూ

**జార్కండ్‌లో గుడ్లు, చికెన్ విక్రయాలపై నిషేధం**



జార్కండ్‌లో బర్డ్ ఫ్లూ వేగంగా వ్యాపిస్తుంది. దీంతో చికెన్, కోడిగుడ్ల విక్రయంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. రాంచీలోని ప్రభుత్వ పౌల్ట్రీ మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ సోమవారం 29-4-2024 సంపుటి: 17 సంచిక: 49 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# విభజన హామీలపై క్లారిటీ ఇవ్వండి

## బయ్యారం ఉక్కు కర్మాగారం ఎక్కడ?

### కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వలేదు

### క్లారిటీ ఇచ్చాకే మోదీ రాష్ట్రానికి రావాలి



### బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్లే

### బీఆర్ఎస్ చచ్చిన పాముతో సమానం..

### సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

హయత్‌నగర్ నుంచి మెట్రోను విస్తరించే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ వాసులకు కీలక హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ పదేళ్లలో తెలంగాణకు నిధులు, పరిశ్రమలు ఇవ్వలేదని విమర్శించారు.

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా సీఎం రేవంత్ రెడ్డి వనస్థలిపురం, ఎల్బీనగర్ లో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. ఈ నియోజకవర్గం నుంచి సునీతకు 30వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు. వరద ముంపు సమస్యతో పాటుగా హయత్‌నగర్ నుంచి మెట్రోను త్వరలోనే విస్తరించే బాధ్యత తనదని వెల్లడించారు. తెలంగాణను నిండా ముంచేందుకే మోదీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బయ్యారం ఉక్కు కర్మాగారం ఇవ్వలేదని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వకుండా తరలించుకు పోయారని మండిపడ్డారు. మోదీ విభజన హామీలపై క్లారిటీ ఇచ్చిన తర్వాతనే రాష్ట్రంలో అడుగు పెట్టాలన్నారు. వరదలు వచ్చినప్పుడు బండిపోతే బండి ఇస్తామన్న బండి సంజయ్.. మిగతా 2లో..

# రైతులకు భరోసా ఏది?

## సమగ్ర పంటలబీమా ఎక్కడ!

### రైతులను సకాలంలో ఆదుకోవడంలో విఫలం

## రైతులపై అందరూ జాలి చూపిస్తున్నవారే




న్యూఢిల్లీ,ఏప్రిల్28: రైతుల సంక్షేమం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న పాలకులు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి. కార్యాచరణ సిద్ధం చేయాలి. దేశంలో ఉన్న ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించి సమగ్ర పంటలబీమా పథకం రచించాలి. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వాలతో ప్రమేయం లేకుండా సాయం అందేలా చూడాలి. అప్పుడే రైతులకు భరోసా దక్కగలదు. ఇటీవల పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షంతో అన్నదాతల నెత్తిన పిడుగు పడింది. పెట్టిన పెట్టుబడులు వర్షార్పణం అయ్యాయి. పంటలు వసే మిగతా 12లో..

ఎన్నికల వేళ రైతులపై అందరూ జాలి చూపిస్తున్నవారే. వారికి రుణమాఫీ చేస్తామని కొందరు, గతంలో మేం చేసిన కార్యక్రమాలు అమలు కావడం లేదని మరికొందరు, మద్దతు ధరలు చెల్లిస్తామని ఇంకొందరు ఇలా సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. 75 ఏళ్ల ఎన్నికల భారతంలో ప్రతి ఎన్నికల్లోనూ ఇది సర్వసాధారణంగా మారింది. విపత్తు సాయం కింద కొంత నిధిని కేంద్ర,రాష్ట్రాలు కలపి పటిష్ట యంత్రాంగాన్ని, నిధిని ఏర్పాటు చేస్తే బాగుండేది. ఎక్కడ ఎప్పుడు ఎలాంటి విపత్తు కలిగినా ఆదుకునేలా ప్రత్యేక యంత్రాంగం ఉండాలి. ప్రత్యేక నిధులు ఉండాలి. ఈ నిధులను తక్షణం రైతులకు అందించేలా చూడాలి. అలాగే సమగ్ర పంటల బీమా అన్నది దేశానికంతటికీ ఒకేలా ఉండేలా చొరవ తీసుకోవాలి. బీమా కంపెనీలు తక్షణం నష్టం అంచనావేసి పంట నష్టాన్ని అందించాల చూడాలి.

## అమెరికాలో టోర్నడోల బీభత్సం..

### అనేక ప్రాంతాల్లో దెబ్బతిన్న ఇళ్లు



అమెరికాలో టోర్నడోలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నెబ్రాస్కా రాష్ట్రంలో టోర్నడోల వల్ల పెద్ద ఎత్తున ఇళ్లు దెబ్బతిన్నాయి. అనేక ప్రాంతాల్లో దుమ్ము, ధూళితో కూడిన భారీ ఈదురు గాలులు వీస్తున్నాయి. టోర్నడోలు ముందుకు కదులుతుండగా కొందరు తీసిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అనేక మిగతా 2లో..



## పీఎఫ్ఐతో కాంగ్రెస్ చేతులు కలిపింది

### కాంగ్రెస్ అధికారంలో శాంతిభద్రతల క్షీణించాయి

### కాంగ్రెస్ పార్టీకి మొఘల్ ఆలోచన

### ఔరంగజేబు దురాగతాలు గుర్తుకు రావడం లేదా?

### రాహుల్ గాంధీపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. బుజ్జగింపు రాజకీయాల కోసం రాహుల్ ఆరాటపడుతున్నారని ఆరోపించారు. కర్ణాటకలోని బెళగావిలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో మోదీ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ..ఓటు బ్యాంకు కోసమే దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటాలకు సంబంధించిన పుస్తకాలను రాయించిందని అన్నారు. బుజ్జగింపు రాజకీయాల కోసం మిగతా 12లో..

## శంషాబాద్ విమానాశ్రయం రన్‌వేపై చిరుత కలకలం

### భయంతో పరుగులు పెడుతోన్న సిబ్బంది!

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టులో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. ఆదివారం తెల్లవారుజామున రన్‌వేపై పరిగెత్తిన చిరుతను ఎయిర్‌పోర్ట్ పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించారు. విమానాశ్రయం సమీపంలో చిరుతపులి ఆనవాళ్లు కనిపించటంతో ప్రజల్లో తీవ్ర భయాందోళన మొదలైంది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై చిరుత పులి కనిపించటంతో విమానాశ్రయ సిబ్బంది అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న వైల్డ్‌లైఫ్ విభాగం సిబ్బంది, జూ అధికారులు.. శంషాబాద్ విమానాశ్రయ పరిసరాల్లో చిరుత కోసం విస్తృత గాలింపు చేపట్టారు. సమాచారం అందుకున్న మిగతా 12లో..



## 15 సీట్లు వస్తే బీఆర్ఎస్‌దే

# కీలకపాత్ర

## ఈసారి కేంద్రంలో వచ్చేది హంగే..

## రాజకీయాల కోసం గోదావరి పణం

### కేంద్రంలోని బీజేపీ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదు

### చేతగాని సీఎం రేవంత్‌రెడ్డి నోరుమెదపట్లేదు

### ఐదునెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

### ప్రభుత్వం మెడలు వంచి హామీలను అమలు చేయిస్తాం

### తెలంగాణ ప్రజానీకం తరపున కొట్లాడేది బీఆరెస్సే

### బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్



బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో హంగ్ రాబోతుందని.. అందులో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించబోతుందని కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్, హన్మకొండలో ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. 'ఈ రోజు ప్రచారం డంబాచారం. నరేంద్ర మోదీకి కూడా 200 సీట్లు దాటే పరిస్థితి లేదు. రోజూ పేపర్లలో వార్తలు వస్తున్నయ్. ఈ మోఖాలో ఇవాళా.. తెలంగాణలో పార్లమెంట్ సీట్లన్నీ మనమే గెలిస్తే పేగులు తెగేదాకా కొట్లాడే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ పార్టీ. మిగతా 2లో..

## హామీలు అమలు చేయకుంటే దిగిపో

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్

సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేదంటే గద్దె దిగిపోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉత్త మాటలతో ప్రజలకు న్యాయం జరుగదని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఎంకు చురకలంటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తొందరపడి ఓటేశామా? అని ఇప్పటికే ప్రజలు ఆలోచనలో పడ్డారని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నదని, కాంగ్రెస్ మిగతా 12లో..



## న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ ఎదుట మహిళ నిరసన

ప్రజాజ్యోతి ఏప్రిల్ 28(చెన్నూరు)

న్యాయం చేయాలంటూ ఓ దళిత మహిళ చెన్నూరు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేయడం స్థానికంగా విమర్శలకు దారి తీసింది. చెన్నూరు పట్టణానికి చెందిన గడ్డం వెంకటేష్ అనే యువకుడు తన పదిహేడేళ్ల కూతురును ప్రేమ పేరుతో శారీరకంగా వాడుకొని వదిలేసాడని, న్యాయం కోసం పదిహేను



రోజుల నుండి పోలీసుల చుట్టూ తిరుగుతున్నా చెన్నూరు నుండి కోటపల్లి పోలీస్ స్టేషన్ కు, కోటపల్లి నుండి చెన్నూరు పోలీస్ స్టేషన్ కు తింపుతున్నారే తప్ప పోలీసులు తమకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. మహిళలు, బాలికల రక్షణ కోసం కొత్త చట్టాలు అమలులోకి తీసుకువచ్చినప్పటికీ పోలీసులు అందుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఆమె ఆవేదన తెలుసుకున్న చెన్నూరు ప్రెస్ క్లబ్ సభ్యులు రంగ ప్రవేశం చేయగా, పోలీసులు ఆమె పిర్యాదును స్వీకరించి, బాధిత మహిళకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆమె నిరసన విరమించింది.

## ప్రతిభ సాధించిన విద్యార్థినికి ఎమ్మెల్యే సన్మానం

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)

ఇంటర్మీడియేట్ లో ఫలితాలలో తెలంగాణ స్టేట్ ఫస్ట్ టాపర్ గా నిలిచిన కదం అంకిత ను ఆదివారం ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్





ఘనంగా సన్మానించారు. ఇటీవల విడుదలైన ఫలితాలలో 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంలోని తానూర్ మండలంలోని ఉమ్రి వాసులు దత్తహరి పాటిల్ కుమార్తె విద్యార్థిని కదం అంకిత ఘనత సాధించడం సంతోషకరమని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని, తన సహకారం అన్ని వేళలా అందజేస్తామని తెలిపారు.

## విద్యార్థులకు అండగా మోహన్ రావ్ ప్రజాట్రస్ట్

### త్వరలో స్టడీ హాలుకు అదనపు వసతుల కల్పన

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 28,(ప్రజాజ్యోతి)

వ్యక్తిగత పరిస్థితులలో పోటీ పరీక్షలకు సన్నద్ధం కాలేని విద్యార్థుల కోసం బైంసా పట్టణంలో మోహన్ రావు పటేల్ ట్రస్ట్ అనుకూలమైన ఆవసరాలు, పరిస్థితులు





కల్పించి, భావితరాలకు మంచి మార్గాన్ని కల్పించారు. ఈ సందర్భంగా శనివారం స్టడీ హాల్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత కార్యక్రమంలో మోహన్ రావు పటేల్ ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ పాల్గొన్నారు. విద్యార్థులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ... ఇంటి పరిసరాల్లో చదువుకోవడానికి అనుకూలమైన పరిస్థితులు, నగరానికి వెళ్లి చదువుకునేంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో పరీక్ష కాలంలో ఈ ట్రస్ట్ ఏర్పాటు చేసి, మా భవిషత్తుకు బాట వేసిన మోహన్ రావు పటేల్ గారికి ఋణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ... దక్షిణ భారతదేశంలోనే అత్యంత పుణ్యక్షేత్రం గల బాసర ప్రాంత ప్రజలమని, విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడాని మరికొన్ని అవసరాలను త్వరలో కల్పిస్తానని, ఉన్నత స్థానాలకు చేరేందుకు స్టడీ హాల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చోరీకి పాల్పడిన నిందితుడి అరెస్ట్

నేరడిగొండ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి )

మండలంలోని వరుణ్ లిక్కర్ మార్ట్ లో గురువారం షట్టర్ తాళాలు పగలగొట్టి



చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు, ఎస్సై కథనం ప్రకారం నిందితుడు మద్దుల రాజశేఖర్ (22 ) తాగుడికి జల్సాలకి అలవాటు పడి డబ్బులు లేక మందు కోసం డబ్బుల కోసం దొంగతనానికి పాల్పడ్డాడని, నిందితుడి నుండి దొంగతనానికి వాడిన గడ్డపార పారా వస్తువులను దొంగలించిన సొత్తు 14600 రూపాయలను స్వాధీన పరుచుకొని నిందితుడిని రిమాండ్ కు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు, ఈ కేసును చాకచక్యంగా చేదించినందుకు ఎస్సై శ్రీకాంత్, సిఐ భీమేష్ పోలీస్ సిబ్బందిని ఉట్నూర్ డిఎస్పి నాగేందర్ అభినందించారు.

# పట్టణంలో మూగజీవుల సేవా సంఘం ఏర్పాటు

## సంఘ ఏర్పాటులో పలువురికి సన్మానాలు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28, ( ప్రజాజ్యోతి ): రామకృష్ణపూర్ ఠాగూర్ స్టేడియంలో ఆదివారం మూగజీవులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం





కోసం కటుకం నాగరాజు, బాబు రావు, అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి హాజరైన సభ్యుల సమక్షంలో కమిటీని నియమించుకోవడం జరిగిందని తెలిపారు. సంఘనికి ప్రసిడెంట్ కటుకం నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ సంగెం శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబురావు, అసిస్టెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల శ్రీనివాస్, జనరల్ సెక్రటరి హరిప్రసాద్, కోశాధికారి టి. రమణరావు, అసిస్టెంట్ కోశాధికారి మర్రి స్వామి, జాయింట్ సెక్రటరీ గ్యాస్ శ్రీనివాస్, సలహాదారునిగా రాజుసమ్మయ్య లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం ప్రసిడెంట్ కటుకం నాగరాజు మాట్లాడుతూ మూగజీవులు ఈ వేసవిలో ఆహారం, నీరు దొరకక రోడ్ల ప్రక్కన ఉన్న చెత్త ,కవర్లు తిని అనారోగ్యంతో చాలా ఆవులు చనిపోవడం జరుగుతుందని, ఇది తనకు చాలా బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తపరిచారు. అనంతరం ఆర్గనైజింగ్ సెక్రటరి బాబురావు మాట్లాడుతూ మూగజీవులపట్ల తనకు అమితమైన ప్రేమ,జాలి ఉంటాయని తను ప్రతినిత్యం ఒక దినచర్యగా ఉదయం, సాయంత్రం పక్షులకు, జంతువులకు ఆహారాన్ని తోచినంతలో కొంతమంది మిత్రుల సహాయంతో అందజేయడం జరుగుతుందని తెలిపారు. హరిప్రసాద్ మాట్లాడుతూ మూగజీవులకు అందరి సహాయ సహకారాలు తీసుకుని మరింత సేవా కార్యక్రమాలు చేసేలా కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభ్యులు మాట్లాడుతూ రామకృష్ణపూర్ లో ఉన్న మూగజీవుల ఆకలిని తీర్చడమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయడం జరుగుతుందని,ఎవరైనా మూగజీవులను హింసించిన ఎనిమల్ యాక్ట్ ప్రకారం వారిపై చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరు మూగజీవులపట్ల మానవత్వాన్ని కలిగి ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కటుకం నాగరాజు,బాబురావు, రమణారావు, సంగెం శ్రీధర్, హరిప్రసాద్, మర్రి స్వామి, కంచర్ల శ్రీనివాస్, గ్యాస్ శ్రీనివాస్, రాజ సమ్మయ్య, పిస్క రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ వల్లే గ్రామాలు అభివృద్ధి :ఎమ్మెల్యే పాయల్ శంకర్

### మావాలలో బీజేపీ విస్తృత ప్రచారం

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజాజ్యోతి)

కేంద్రం లో ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వల్లే గ్రామాలు అభివృద్ధి



చెందుతున్నాయి అని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి, ఎ మ్మెల్యే పాయల శంకర్ అ న్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో బీజేపీ పార్లమెంట్ ఇంచార్జ్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మావల మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించా రు. భట్టి సవర్గావ్, దుబ్బగూడ మావల ప్రాంతాల్లో అలాగే పట్ట ణం లోని గాంధీనగర్ గడప, గడపకు వెళ్లి ప్రచారం చేశారు. గ్రామస్థులకు నరేంద్రమోడీ గ్రామీణ ప్రాంతాల ప్రజలకోసం చేపట్టిన పథకాలను వివరించా రు. ఏ ప్రభుత్వం చేయని సాహ సోపేత నిర్ణయాలను మోడీ ప్రభుత్వం తీసుకుందని తెలి పారు, ఉపాధి హామీ కూలీలకు వారి డబ్బులను నేరుగా వారి వారి అకౌంట్లలో వేసేలా చేసి జిల్లా కాలెక్టర్లను ఉపాధి హామీ పథకానికి బాద్యులను చేశార న్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులను చేశారన్నా రు.కానీ గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ఆ పథకాలను తమ విగా చెప్పుకుంటున్నారని అ న్నారు. పేదలకు ఉచిత సన్న బియ్యం అందించిన ఘనత మోడీ ప్రభుత్వం దేనని అన్నా రు. కరోనా



కష్టకాలంలో నరేం ద్రమోడీ అన్నివర్గాల ప్రజలను ఆదుకున్నారని అన్నారు. కమ లం పువ్వు గుర్తుకు ఓటేసి బీజే పీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి మల్లి నరేంద్రమోడీ ని ప్రధానిని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి రెడ్డి, గంగారెడ్డి, జోగు రవి, అకుల ప్రవీణ్, శరత్, నరేష్, ఆదినాథ్, శివ, సాయి, గోపి, ప్రమోద్, మహేందర్, ముకుంద రావు, శ్రీనివాస్, దశరథ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశం అభివృద్ధి

నేరడిగొండ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ):

బిజెపి పార్టీ మండల కన్వీనర్ సబ్లే సంతోషింగ్, ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి ప్రతి ఇంటింటి కెళ్ళి బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గేడెం నగేష్ గెలుపే ధ్యేయంగా మండల లో ముమ్మర ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు, ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలోని భీమన్న ఆలయంలో పూజలు చేసిన అనంతరం భీమన్న కాలనీ, న్యూ హనుమాన్



కాలనీ, మహారాజుల కాలనీ, పాత హనుమాన్ కాలనీలలో ఇంటింటికి ప్రచారంన్ని నిర్వహించి బిజెపి కి పట్టం కట్టాలని బిజెపితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఓటర్ మహాశయులకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు,ఈ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి గేడం నగేష్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ జివి రమణ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాఘవులు, నాయకులు నారాయణ్ సింగ్, శంకర్, పరుశురాం, నారాయణ, నరేందర్ ,భూమేష్, గంగాధర్, సురేష్, శ్రీను, కమల్ సింగ్, మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కృష్ణ, రాజు, రాజేశ్వర్,జమీర్, రంజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు ఘనస్వాగతం పలికిన నారాయణపూర్ గ్రామ స్థులు

సిరికొండ ఎప్రిల్ 28, (ప్రజాజ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియో జకవర్గం సిరికొండ మండలం లోని మారుమూల నారాయణ పూర్ గ్రామంలో పెళ్లి మహొత్స వ కార్యక్రమంలో వెళ్లిన సంద ర్భంగా ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు కి నారాయణపూర్ గ్రామస్థులు ఆదివాసి సాంప్రాదయ వాయి ద్యాలతో ఘనస్వాగతం పలికా రు. పెళ్లి మహొత్సవం అనంత రం గ్రామ పటేల్ మడావి తెలం గాణరావు, సార్మేడి పెందోర్ సుంగు అధ్వర్యంలో నిర్వహిం చిన సమావేశంలో ఎంపీ అభ్య ర్థి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభు త్వ హయాంలో జరగిన అభి వృద్ధి, సంక్షేం కార్యక్రమాల గు రించి వివరిస్తూ, ప్రస్తుతం ఏర్ప డిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఏ రకంగా మో సం చేస్తుందో వివరించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నిలబడ్డ తనకు కారు గుర్తుకు ఓటు వేసి అత్య ధిక ఓట్ల మెజారిటీ తో గెల్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ నాయకు లు, ఆదివాసీలు నాయకులు, గ్రామస్థులు మహిళలు పాల్గొ న్నారు.



## గులాబి అభ్యర్థి గెలుపే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రచారం

నేరడిగొండ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ):

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆదేశాల మేరకు బి ఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ శివారెడ్డి, ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి ప్రతి ఇంటింటి కెళ్ళి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు, గెలుపే ధ్యేయంగా మండల లోని బోరిగాం, సేవదాస్ నగర్, ఆయా గ్రామాలలో ముమ్మర ప్రచారం



చేస్తున్నామని పేర్కొన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించి మళ్లీ బిఆర్ఎస్ కి పట్టం కట్టాలని ఓటర్ మహాశయులకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు, ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు సయ్యద్ జహీర్,మదన్ సింగ్, లక్ష్మణ్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి , గులాబ్ సింగ్, వినేష్, విశాల్ దిప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నాయక్ పోడు ఆరు సంఘాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం

### అడెల్లి అమ్మవారినీ దర్శించు కున్న మాజీ మంత్రి

నిర్మల్ ఎప్రిల్ 28, (ప్రజాజ్యోతి)

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మం డలంలోని అడెల్లి అమ్మవారిని



మాజీమంత్రి జోగు రామన్న దర్శించుకున్నారు. అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం నాయక్ పోడ్ సంఘం జిల్లా అధ్యక్షుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ డిసిసిబి చైర్మన్ రామ్ కిషన్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. అనంతరం జోగు రామ న్న మాట్లాడుతూ ఎంపీ అభ్య ర్థి ఆత్రం సక్కుగెలుపు లక్ష్యంగా పనిచేస్తూ నాయక్ పోడ్ 6కుల సంఘాలు రాజకీయంగా, ఆర్థి కంగా, విద్యాపరంగా ముందు కు వచ్చేందుకు కృషి చేసి మద్ద తుగా నిలుస్తుందని అన్నారు. రాజకీయాల్లో నాయక్ పోడు ఆరు కుల సంఘాల ఉన్నత పదవుల్లో రాణించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఆరు కు లాలు కూడా ఐక్యతగా రాణిం చి సంఘ అభివృద్ధికి పాటు ప డాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ రామ్ కిషన్, మాజీ ఎంపీపీ రాజన్న, గుడిస పోచయ్య, శంకర్, శ్యా మ్ రావు,కొడప సోనేరావు, పృ థ్వి, దుర్వా నగేష్, స్వయం రాందాస్, గేడం భారత్, తదిత రులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 28, (ప్రజాజ్యోతి)

ఆదిలాబాద్ పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీ తమ ఎంపీ ఎన్నికల ప్రచారాన్ని హెూరెత్తిస్తుంది. అం దులో భాగంగానే బుక్తాపూర్ లో చేపట్టిన ప్రచారంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు , మున్సిప ల్ చైర్మన్ ప్రేమెందర్ పాల్గొన్నా రు. గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కలుస్తూ కారు గుర్తుకు గెలిపించాలని సూచించారు. అనంతరం ఆత్రం సక్కు మాట్లా డుతూ బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆ ర్ నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు ఉన్నతమై న విద్యకు ప్రాధాన్యం కల్పించి అలాగే వారి కుటుంబంలో సంక్షే మ పథకాలను అందించి ప్రతి కుటుంబం కు అండగా నిలిచిం దన్నారు. మోసపూరిత హామీల తో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలకు తీవ్ర ఇబ్బందుల కు గురి చేయడమే కాకుండా సంక్షేమ పథకాలు అందించడం పూర్తిగా విఫలమైందని పేర్కొ న్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు ప్రజలు పూర్తిగా గమనిస్తున్నా రని, ఈనెల 13న నిర్వహించే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు బ్రహ్మరథం పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో పండ్ల శ్రీనివాస్, స్వరూప, రాణి, బుడగం మమ త, రామ్ కుమార్, నవతె శ్రీని వాస్, కరుణ, తదితరులు పా ల్గొన్నారు




## ఇచ్చోడ సత్సంగ్ కార్యక్రమంలో పాల్గొన్న అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్

ఇచ్చోడ ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి)

ఇచ్చోడ మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో ఆదివా రం శ్రీ హర భక్త పారాయణ నారయణ్ మహరాజ్ ఆధ్వ ర్యంలో జరిగిన సత్సంగ్ కార్య





క్రమంలో అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ పాల్గొన్నారు. సత్సంగ్ కార్యక్రమం లో శ్రీ నారాయణ్ మహరాజ్ గా చేసిన ప్రవచనాలను ఆలకించా రు. అనంతరం గోడం నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎంద రినో సన్మార్గంలో నడిపిస్తూ, సత్సమాజ నిర్మాణం కోసం నిరం తరం కృషి చేస్తున్న శ్రీ నారాయ ణ్ మహరాజ్ ఈ ప్రాంతంలో ఉండడం మన అదృష్ట మని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట జిల్లా బీజేపీ అధ్యక్షులు పతాంగే బ్రహ్మానం ద్, స్థానిక నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### వంశీచంద్ రెడ్డిని గెలిపించండి
### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)
రాష్ట్రంలో, దేశంలో, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం





కౌకుంట్ల మండలంలోని అప్పంపల్లి, కౌకుంట్ల, పేరూర్, గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం అడ్డాకుల మండలం రాచాల గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం, నవగ్రహాలు, గణపతి, నందీశ్వరుడి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. మదనాపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ స్పైసీ కిచెన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, అడ్డాకుల మండల అధ్యక్షులు తోట శ్రీహరి, వైస్ ఎంపీపీ రాధిక, రాచాల మాజీ సర్పంచ్ తిరుపతయ్య యాదవ్, సునీత్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్28:
నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది.కొడంగల్ కాంగ్రెస్ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి,ఆదేశాల మేరకు మద్దూర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సి. చంద్రప్ప



ఆధ్వర్యంలో ఖాజీపూర్ గ్రామంలో ఇంటి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.మహబూబ్ నగర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.మద్దూర్ మండలంలో ఖాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది.మహబూబ్ నగర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లావంశీచందర్ రెడ్డి,ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు.ప్రచారంలో భాగంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలు,అరు గ్యారంటీలు అమలు చేసిన హామీలను వివరిస్తూ... కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు నేతలంతా కలిసికట్టుగా కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మహిపాల్,సోషల్ మీడియా ఇంచార్జి యండి.ఖాజా,సాయప్ప,గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లా వంశీ చంద్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

### టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఎస్ వినోద్ కుమార్

మహబూబ్ నగర్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )
30వ వార్డు కోఆర్డినేటర్ టీపీసీసి ప్రధాన కార్యదర్శి యెస్. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి వార్డు లో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర కీలకంగా ఉంటుందని తెలిపారు. ఓటర్ మ్యాపింగ్ ప్రాధాన్యతను వివరించారు. ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రజాపాలన ఆరు గారెంటిలను, కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించాలన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి సుదర్శన్, గడిగే శంకర్, శేఖర్, నిర్మల, నరేందర్, మహేష్, అనిల్, సాధిక్ హుస్సేన్, మహమ్మద్ బురాన్, సోను తదితరులు పాల్గొన్నారు



## ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించండి

### - ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు వి రాములు యాదవ్

మహబూబ్ నగర్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )
పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు తమ ఓటు ద్వారా ఓడించాలని ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చారని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా తెచ్చి, కార్మిక హక్కులను హరించారని, రోజుకు 178 రూపాయలు కనీస వేతనం ఉండాలని నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి కార్మిక వర్గాన్ని అన్యాయం చేయడమేనని అన్నారు. దేశ సంపదను మతోన్మాద కార్పొరేట్లకు కట్టబెట్టారని, అదాని, అంబానీలకు దేశ సంపాద మొత్తము దోచిపెడు తున్నారని, సంపదను సృష్టించే కార్మిక వర్గానికి కన్నీళ్లు మిగిల్చారని. కనీస వేతనాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని, పిఎఫ్ ను సైతం షేర్ మార్కెట్లో పెట్టడం అన్యాయమన్నారు. ఇంకోవైపున 8 గంటల పనిని 12 గంటలకు పెంచబోతున్నారని. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు పరుస్తున్నారని, మరోవైపున యాజమాన్యాలకు పారిశ్రామికాధి



పతులకు బిజెపి ప్రభుత్వం వంత పాడుతుందని అన్నారు. బిజెపిని ఓడించి, కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశం లో ఐఎన్టీయూసీ టౌన్ అధ్యక్షుడు ఎండి బాబు మియా, మహేష్ కుమార్ రాజు, సత్యం , ఎం రాజు తదిరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కొరత.. అడిగే నాథుడే లేడు

అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) ఏప్రిల్ 28:
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం, గద్వాల జిల్లాలో గత మూడు రోజుల నుండి విపరీతమైనటువంటి కరెంటు కొరతగా ఉంటుంది.కరెంటు కొరత ఉండడంతో ప్రజల్లో ఆవేదన కలుగుతుంది. ఇంతకు ముందున్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంత వడగండ్ల వాన వచ్చిన,ఎంత గాలులు వీచినా,అసలు కరెంటు పోయేదే కాదు.కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో విపరీతమైనటువంటి కరెంటు కొరత ఉ ంటుంది.కరెంట్ కొరతో నే కాకుండా నీళ్ల కొరత కూడా ఉ ంటుంది.అసలు ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది? ఈ నాయకులు ఏం చేస్తున్నారు. ప్రజలకు న్యాయం చేసే నాయకుడు లేడన్నట్టు ప్రజలు మాట్లాడుతున్నారు.అసలు గాలు లేవు వానలు లేవు,మరి ఎందుకు ఈ కరెంటు కొరత చేస్తున్నారు.ఆదివారం నాడు మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 7 అయితే కూడా కరెంటు రాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇది అసలే ఎండాకాలం.ఎండాకాలంలో 44 డిగ్రీలు,భగభగ మండుతున్నటువంటి ఎండలు ఉండగా దానికి తోడుగా కరెంటు కొరతగా ఉంటుంది. కరెంటు కొరత ఉ ండడంతో ప్రజలు ఎక్కడ కూర్చోవాలి ఇళ్లల్లో ఉందామంటే కరెంటు లేదు.బయట ఉందామంటే విపరీతమైనటువంటి ఎండ ప్రజలు ఎలా బ్రతకాలి అన్న ఆవేదన ప్రజల్లో బాధ కలుగుతుంది.అసలు ఈ ప్రభుత్వంలో ఈ విధంగా జరుగుతాదని మేము ఊహించలేదని ప్రజలు మాట్లాడుకోవడం



జరుగుతుంది.కాబట్టి ఇప్పటికైనా నాయకులు కరెంటు విషయంలో నీళ్ల విషయంలో కొరత లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ వచ్చింది.. కరువు తెచ్చింది

### - మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో జోరందుకున్న బీజేపీ ఎన్నికల ప్రచారం
### - కాంగ్రెస్ మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టిన డీకే అరుణ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )



కాంగ్రెస్ ప్రభుత్వ చేతకాని తనం వల్లే రాష్ట్రం కరువు కొరల్లో కూరుకుపోయిందని పార్లమెంటు బిజెపి అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ఆదివారం జడ్చర్ల నియోజకవర్గంలోని సూరారం పోలేపల్లి కిష్టారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు, మోసాలను ఎండగడుతూ సెటైర్లు వేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ కు ఓట్లు అడిగే దమ్ము, హక్కు లేదన్నారు. పోలేపల్లి సూరారం గ్రామాల్లో అరుణకు స్థానికులు బ్రహ్మరథం పట్టారు. బ్యాండు మేళాలు, వాయిధ్యా ఆటపాటలు, పటాకుల మోతలతో నిరాజనాలు పలికారు. గత ఎన్నికల్లో అరుగ్యారంటీ లంటూ కాంగ్రెస్ మాయ మాటలు చెప్పి గద్దెను ఎక్కిందని, ఇంకా నమ్మితే మళ్ళీ మోసపోతారన్నారు. మేము కాంగ్రెస్ లా జూటాకొర్ కాదు మోదీ గ్యారంటీ అంటే అది పర్మనెంట్ గ్యారంటీ అని పేర్కొన్నారు.

## బిజేపి' భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా పని చేయాలి

### -తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రేమ కుమారి

మౌలాలి, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి):
బీజేపీ మౌలాలి డివిజన్ బూత్ కమిటీ సమావేశం శనివారం





బిజేపి అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధించడమే లక్ష్యంగా పని చేయాలని తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే, మల్కాజిగిరి అసెంబ్లీ ఇన్చార్జ్ ప్రేమ కుమారి అన్నారు. శనివారం రాత్రి చంద్రగిరి కాలనీ కమ్యూ నిటీ హాల్ లో వినాయక్ నగర డివిజన్ బూత్ కమిటీ సమావేశం నిర్వ హించారు. స్థానిక కార్పొ రేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రేమకుమా రి మాట్లాడుతూ..ప్రధాన మంత్రి నరేంద్ర మోడితోనే దేశంలో రామరాజ్యం సిద్ధి స్తుందన్నారు. నరేంద్ర మో డీని నమ్మండి, మల్కాజి గిరిలో బిజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ ని గెలి పించుకోవాలని కోరారు. బీజేపీ గెలుపుతోనే మల్కాజిగిరి ప్రాంతం అభి వృద్ధి సాధ్యమని తెలిపా రు. కేంద్రంలో నిధులు ఇచ్చేది నరేంద్ర మోడీ, ఆ నిధులు తేవాలంటే బిజెపి ఎంపీ అభ్యర్థిని గెలిపించు కోవాలని సూచించారు. నరేంద్ర మోడి మూడవ సారి ప్రధాన మంత్రి కావా లంటే బిజెపి అభ్యర్థిని ప్రజలు అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని కోరా రు. దీని కోసం ఈ రెండు వారాలు పార్టీ శ్రేణులు సుశిక్షితు లైన సైనికుల్లా పని చేయాలని ఆమె సూచించారు. ఈ కార్య క్రమంలో వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, రాష్ట్ర, జిల్లా, డివి జన్ నాయకులు, కార్యక ర్తలు, బూత్ ప్రెసిడెంట్ లు పాల్గొన్నారు.
మౌలాలిలో...
రాత్రి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయి మబాబు ఆధ్వ ర్యంలో జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు ఎమ్మెల్యే, మల్కాజిగిరి అసెంబ్లీ ఇన్చార్జ్ ప్రేమ కుమారి, మౌలాలి డివి జన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ హాజరైనారు.ఈ సంద ర్భంగా ప్రేమ కుమారి, మాట్లాడుతూ...ప్రతి బూత్ లో బీజేపీ ను మరింత పటిష్టవంతం చేసుకోవాలని సూచించా రు. త్వరలో జరగనున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో, ప్రతి బూత్ లో ఇతర పార్టీల కన్నా అత్య ధిక ఓట్లు మెజారిటీ తీసు కుని రావాలని, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవా లని కోరారు. అదే మీ అందరి లక్ష్యం కావాలని ఆమె సూచించారు. పార్ల మెంట్ ఎన్నికలలో విజ యానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీని యర్ నాయకులు గున్నా ల చంద్రశేఖర్ యాదవ్, ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ సింగం లింగారా వు, నాయకులు శీను, వెంకటేష్ నేత, శివ గౌడ్, శ్రీనివాస్ యాదవ్,పూల పల్లి జగదీష్ యాదవ్, భరత్ భూషణ్ యాదవ్, బూత్ అధ్యక్షులు, కో- ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ టి ఆర్ కు నిజమైన నివాళి : ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్ నగర్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )
తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తుల్లో ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రముఖులు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ స్మారకార్థం వారి శతజయంతి సందర్భంగా 100 రూపాయల కరెన్సీని ఆర్బీఐ ముద్రించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆది



వారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ పురపాలక సంఘం చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి 100 రూపాయల ఎన్ టి ఆర్ కరెన్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు వెంకటయ్య, మురళి, యాదయ్య, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సొంత గూటికి చేరబోతున్న బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యండి చంద్ పాషా

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఎప్రిల్28:
నారాయణపేట జిల్లా మద్దూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యండి.చంద్ పాషా బిఆర్ఎస్ లో మూడు సంవత్సరాలు



మండల ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ వచ్చాడు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై ప్రజాపాలన ద్వారా ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు రావడం వలన ఆదివారం రోజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలిపారు.త్వరలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరుతున్నట్లు మీడియాకు తెలిపారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం

మహబూబ్ నగర్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు బిజెపి ఎంపి అభ్యర్థి డికె అరుణ కు మద్దతుగా పట్టణంలోని 6 వార్డు శ్రీనివాస కాలనీలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు ఎస్ పాండు రంగారెడ్డి



పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాల గురించి వారు ప్రజలకు తెలియజేశారు. ఈ ఇంటింటి ప్రచారంలో జిల్లా కోశాధికారి గుండ సంతోష్, జిల్లా ప్రచార కార్యదర్శి కె.సతీష్ కుమార్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లే ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )
బిజెపికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లే ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు. ఆది వారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం



నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ ప్రసాద్ మాట్లాడుతూ మీ గ్రామంలో ఉన్న జాతీయ రహదారి మరియు గురుకుల పాఠశాల, పాఠశాల, వాటర్ ట్యాంక్లు, రహదారులు నా హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపిస్తే మీకు కావాల్సిన అభివృద్ధి చేస్తానన్నారు.

## శాస్త్రవేత్త ను సన్మానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

ఝరాసంగం, ఏప్రిల్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )
మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీశైలంను ఇటీవల విడుదలైన ఏఎస్ఆర్ బి పరీక్షలో వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డీసీఎంస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్ ఈ సందర్బంగా ఎమ్మెల్యే వారికీ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం తట్టు నారాయణ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్ మాజీ ఆలయ ఛైర్మన్ నర్సింహా గౌడ్ మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీష్ కిషన్ విజయ్ పటేల్ మాణిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా కోర్టులో కాంగ్రెస్‌కి పరాభవం తప్పదు

* కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపిస్తే ప్రజలను మోసం చేసింది
* రిజర్వేషన్లు కేవలం వివేక్ కుటుంబానికేనా సామాన్యులకు కాదా?
* తనను గెలిపిస్తే ప్రభుత్వంతో పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరిస్తా
* మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్.



**మహాముత్తారం,ఏప్రిల్ 28. ప్రజాజ్యోతి:** ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజా కోర్టులో పరాభవం తప్పదని ప్రజలే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో మంథని మాజీ ఎమ్మెల్యే,జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, రాష్ట్ర పరిశీలకులు ఓరుగంటి రమణారావుతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దేవుళ్లను అడ్డం పెట్టుకొని పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దొంగ ఓట్లు వేస్తుందని విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామ అభివృద్ధికి నిదర్శనమని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపిస్తే ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర చేసి మళ్లీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తున్నారని తెలిపారు. మన ఊరు మనబడి కొత్త జిల్లాలు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు రోడ్లు తాగునీరు అన్ని సంక్షేమ పథకాలను కేసీఆర్ తీసుకువచ్చి తెలంగాణను ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంట పొలాలకు సాగునీరు అందక పోవడం, కరెంటు కోతలు, రైతుల ఆత్మహత్యలు, ఆటో డ్రైవర్ ల ఆత్మహత్యలు మొదలయ్యాయని విమర్శించారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఎక్కడున్నారని ప్రశ్నించారు.ఇప్పటికే తెలంగాణలో సాగు నీరు అందక పోవడంతో 20 లక్షల ఎకరాల పొలాలలో ఎండిపోయాయని పేర్కొన్నారు.మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎంతో కృషి చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు వేయమని అడగడానికి వచ్చిన ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలు ఏమయ్యాయని ఎందుకు ఇవ్వడం లేదని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డీఎస్సి పెట్టి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కనీసం ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ఈ సమయంలో ప్రశ్నించే నాయకుడు ఎంతో అవసరమని, ప్రశ్నించే వారిపై పోలీసులతో కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు.రిజర్వేషన్లను వాడుకోవడానికి, వారి ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే వివేక్ కుటుంబం రాజకీయాల్లోకి వస్తుందని కార్పొరేట్ నాయకులకు ప్రజా సమస్యలు ఏ విధంగా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ సారీ పార్లమెంటు ఎన్నికల్లో సామాన్య వ్యక్తిగా, సింగరేణి కార్మికుడిగా ఎంతో రాజకీయ అనుభవం కలిగిన తనను గెలిపిస్తే ప్రభుత్వంతో పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దూసుకుపోతున్న మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ ప్రచారం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా పట్టణంలోని కోర్టు నుండి మొదలుపెట్టి కూరగాయల మార్కెట్ వరకు బిజెపి ప్రచారము నిర్వహించడం జరిగింది బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులను చూసి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన అన్నారు కూరగాయల మార్కెట్లో ప్రతి కూరగాయల అమ్మే ప్రజలతో మాట్లాడుతూ ఈసారి నరేంద్ర మోడీ యొక్క కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి ఈ తెలంగాణలో జరుగుతుందని చెప్పినారు. అదేవిధంగా నేను మళ్ళీ గెలిస్తే తెలంగాణకు ఎన్నో అభివృద్ధి పథకాలను తీసుకువస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు యాప సీతయ్య రాష్ట్ర కౌన్సిల్స్ మెంబర్స్ శశివర్ధన్ రెడ్డి లక్ష్మన్ రావు రాష్ట్ర కార్యదర్శి భానోత్ రాంబాబు టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి జిల్లా కార్యదర్శి చిట్టిమల్ల శీను జిల్లా అధికార ప్రతినిధి ఇందు భారతి టౌన్ ప్రధాన కార్యదర్శి పల్లె సందీప్ టౌన్ ప్రధాన కార్యదర్శి వెన్నమల్ల సందీప్ జిల్లా మాజీ కోశాధికారి శ్యాంసుందర్ శర్మ మల్లం యశ్వంత్ ఎస్ డి రేష్మ ప్రేమ్ రాయుడు వలపదాసు భద్రయ్య చుక్కల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రఘునాథపల్లి, ఏప్రిల్ 28( ప్రజాజ్యోతి:** రఘునాథపల్లి మండలం గబ్బేట గ్రామంలోని హైస్కూల్ 2011_ 2012పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. 2010-11 గబ్బెట 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు 13 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఆదివారం కలుసుకొని ఒకరినొకరు వారి బాల్యంలో చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా ఆట పాటలతో సందడిగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సత్యనారాయణ, మహేందర్, అలిపాష, యూసఫ్, పాషా, రాజు, రమేష్, విద్యార్థులు రంగు రాంబాబు, సోనబోయిన నాగరాజు, చిక్కుడు సమయ్య, తలపల్లి మహేష్, రాజశేఖర్, చందు, అనిల్, రాణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురుపై కేసు నమోదు

* ఎస్సై శ్రావణ్ కుమార్

**చిట్యాల ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)** పేకాట ఆడుతున్న ఐదుగురుపై కేసు నమోదు చేసి వారి వద్ద లభించిన రూ 6వేలను సీజ్ చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలోని తిర్మలాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో తనిఖీలు నిర్వహించగా గ్రామానికి చెందిన ఐదుగురిని పట్టుకొని నగదు రూ 6000, 52 కార్డ్స్ స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**సంగెం, ఏప్రిల్ 28,(ప్రజా జ్యోతి):** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బిజెపి పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కొరకై మండల కేంద్రంలో చాతాళ్ళ రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కొరకై కరపత్రం విష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గామంద రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా, పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాదిగలను అణిచివేస్తూ మాదిగల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఎస్సీ వర్గీకరణ చేస్తామని నరేంద్ర మోడీ ఇచ్చిన మాటకు లోబడి బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో చాతాళ్ళ రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద ప్రభాకర్ మాదిగ ఎంజెఎల్‌తటికాయల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగెం మండల నాయకులు ఎంవైయస్ జిల్లా నాయకులు భాషిపాక కృష్ణ ప్రసాద్ మాదిగ సునీల్ మాదిగ భాషిపాక తరుణ్ మాదిగ వేల్పుల రవి యాదవ్ లక్ష్మయ్య మాదిగ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన గండ్ర

**రేగొండ ప్రజా జ్యోతి ఏప్రిల్ 28 :** లింగాల గ్రామ మాజీ సర్పంచ్ మోతే రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పిన భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వైస్ ఎంపీపీ



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 28 ( ప్రజాజ్యోతి ) :-** మండలంలోని తాటికొండ గ్రామంలో ఇటీవల బాణాల లక్ష్మి, బాణాల అగాధం, చల్లా బిక్షపతి, పండుగ గట్టయ్య, దాసరి చంద్రయ్య లు మరణించినందున ఆదివారం స్టేషన్ ఘనపూర్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి వారి యొక్క కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి 5000/- రూపాయలు చొప్పున 25000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు . అనంతరం చల్లా బిక్షపతి, దాసరి చంద్రయ్య వారికి అదనంగా 50 కిలోల బియ్యం అందించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, ఉపాధ్యక్షుడు , గుండె యాదగిరి, మారపాక శ్రీను, మరపాక శ్రీను, బొంకూరి యాదగిరి, మారపాక నందు, మారపాక శ్రీధర్, మారపాక బాబు, బాణాల ఆనందం, ప్రతాపగిరి మల్లేశం,

చొక్కం శ్రీను, బర్మా మల్లేశం, బర్మ రాజు, కోరుకొప్పుల మహేందర్ గౌడ్, తాటికొండ సం పత్, నారబోయిన శ్రీనివాస్, ఎడమ రమేష్, ఓడితం శిరీష్, ఎడమ దాసు, కోరుకొప్పుల కుమార్ గౌడ్ బొల్లం నాగరాజ్, దామెర శ్రీను, మేకల అనిల్, మృతుల కుల పెద్దలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా ఎన్నికల సభను విజయవంతం చేయండి

-మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ):** నేడు మహబూబాబాద్‌బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా పాల్గొననున్న ఎన్నికల బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, బీజేపీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్, టీఆర్ఎస్ లు ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపును ఆపలేరని, మూడవసారి దేశ ప్రధానిగా మోదీ కావడం ఖాయమని దీనిని కూడా ఎవరూ ఆపలేరని ఆయన అన్నారు. ఎంపీగా తన హయాంలో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో చారిత్రాత్మక రామప్ప దేవాలయానికి యునెస్కోచే ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపుకై ఆలయ ప్రాముఖ్యతను మూడు సార్లు లోక్ సభలో ప్రస్తావించి గుర్తింపుకు కృషి చేశానన్నారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ గౌరెల్లి నుండి కొత్తగూడెం వరకు 230 కిలోమీటర్ల జాతీయ రహదారి ద్వారా భద్రాచలానికి కనెక్టివిటీ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సమ్మక్క సారలమ్మ పేరుతో ములుగు జిల్లా, జిల్లాలో కేంద్రీయ గిరిజన విద్యాలయం స్థాపించడం జరిగిందన్నారు. మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పాస్ పోర్ట్ సేవా కేంద్రం తన హయాంలో మంజూరు చేయించి నెలకొల్పడం జరిగిందన్నారు. ఖాజీపేట లో మంజూరైన పీరియాడికల్ ఓవర్ హాల్టింగ్ ను ప్రధానమంత్రి వ్యాగన్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీగా మార్చారన్నారు. కొల్లాపూర్ నుండి మణుగూరు కి కొల్లాపూర్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ హాల్టింగ్ కు కృషి చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వంచే ఏడు ఏకలవ్య పాఠశాలలు, బయ్యారం, టేకులపల్లి, చెర్ల దుమ్ము గూడెం, గుండాల, కొత్తగూడ, గూడూరులో పాఠశాలలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. 7 పోస్టాఫీసు లు ఒకటి సబ్ పోస్ట్ ఆఫీస్ కంబాలపెల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్, జామ తండా నారాయణపురం అప్పరాజుపల్లి గోవిందపురం నల్లవెల్లి లో ఏర్పాటు చేయించానని తెలిపారు. జిల్లాలోని అలంకానిపేట, మహబూబాబాద్, తాళ్లపూసపెల్లి, అడవి రంగాపూర్, రాంపూర్, దేవాదుల లో ఆరు బిఎస్ఎన్ఎల్ టవర్స్ ను ఏర్పాటు చేయించినట్లు మాజీ ఎంపీ పేర్కొన్నారు. అలిన్కో సంస్థ ద్వారా మహబూబాబాద్ నియోజకవర్గంలో దివ్యాంగులకు రూ 2.2 కోట్ల విలువ కలిగిన పరికరాలు పంపిణీ చేశామని ఆయన అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో 5.86 కోట్ల సీఎస్ ఆర్ నిధులతో సోలార్ వీధి దీపాలు మంజూరు చేశామన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్ మేళా ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం జరిగిందన్నారు రూ 80 కోట్ల రూపాయల వ్యయంతో డోర్నకల్లో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేశామని ఏడు రైల్వే అండర్ బ్రిడ్జిలు కేసముద్రం, నెక్కొండ, డోర్నకల్, గార్ల, అశ్వాపురం, పుల్లూరులలో రైల్వే అండర్ బ్రిడ్జి ల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థలు అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న 645 బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీని చేయించామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని పలు రకాల పెండింగ్ లో ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేశామని ఆయన పేర్కొన్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఉద్యోగాలు మణుగూరు బిటిపిఎస్ స్థాపనకు పర్యావరణ అనుమతులపై కృషి చేశామని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ అభ్యర్థులు ఎలాంటి అభివృద్ధి చేయలేదు, చేయరన్నారు. పేదల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ ప్రాంత ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించేందుకు ప్రధానమంత్రి దూతగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు సందేశం ఇవ్వడానికి స్వయంగా వస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీర్వదిస్తూ తనకు మహబూబాబాద్ ఎంపీ సీటు ఇచ్చారని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ కోరారు.

## కన్నుల పండువగా నాగేంద్రస్వామి వార్షికోత్సవం



భక్తులకు వరాలు ఇచ్చే దేవుడు నాగేంద్రస్వామి

**మరిపెడ,ఏప్రిల్28 (ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఆనేపురం నాగేంద్రస్వామి 23 వ వార్షికోత్సవ వేడుకలను ఆధివారం కన్నుల పండువగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం చైత్ర మాసం బహుళ పంచమి రోజు ఆలయ చైర్మన్ గుగులోతు అమ్మనాయక్, ఆలయ నిర్వాహకులు,భక్త మండలి సభ్యులు ఆలయ వార్షికోత్సవాన్ని అంగరంగా వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ వార్షికోత్సవంలో భాగంగా ముందుగా ఆలయంలో ఆనేపురం గ్రామ పురోహితులు బైరోజు యాకాంబ్రాచార్యులు, రాగి ,నితిన్చార్యులు ఆధ్వర్యంలో ప్రభాత సేవ,అభిషేకం, గణపతి పూజ,పుణ్యాహవాచనం, రుత్వికరణ, యాగశాల ప్రవేశం, నవగ్రహ, మూలమంత్రహవనం, అష్టదిక్పాలక బలి ప్రధానం, పూర్ణాహుతి, మహానివేదన, సాయంత్రం బండ్లు తిరుగుట, స్వామివారి ఏకాంత సేవ కార్యక్రమాలు, మహా మంహాళ హారతి, శయన హారతి తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ గుగులోతు అమ్మ నాయక్, కాంతమ్మ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా జరిగే జాతరకు చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాల నుంచి వందలాది భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో బండ్లు - తిరుగుట (ప్రభ బండ్లు) కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. జాతర సందర్భంగా పోటెత్తిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గుగులోతు అమ్మ నాయక్ మాట్లాడుతూ భక్తులకు వరాలిచ్చే దేవుడిగా ఆనేపురం నాగేంద్ర స్వామికి పేరుందని తెలిపారు. స్వామివారి దయతో సకాలంలో సంవృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషంతో సుభిక్షంగాఉండాలనిఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఆలయానికి ప్రహరి గోడ, గేట్లు, బోరు, నాపరాళ్లు వేయుటతో పాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం కోసం భక్తులు, దాతలు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ భక్త మండలి సభ్యులు, భక్తులు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాలో అంతరాయం

-మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ సురేందర్

**మరిపెడ ఏప్రిల్28,( ప్రజా జ్యోతి ):** మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పరిధిలో సోమవారం మంచినీటి సరఫరా నిలిచిపోతుందని మహబూబాబాద్ జిల్లా మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సురేందర్ తెలిపారు. మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు నీటిని అందించే పాలేరు రిజర్వాయర్ వద్ద ప్రధాన పైప్ లైన్లకు సంబంధించి మరమ్మతు పనులు నెలకొన్న నేపథ్యంలో నీటి సరఫరా నిలిచిపోనుందని చెప్పారు. మహబూబాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాలతో పాటు వరంగల్ జిల్లా పరిధిలోని రాయపర్తి, నర్సంపేట డివిజన్ లో అన్ని గ్రామాలు, ఆవాసాలకు సోమవారం మంచినీటి సరఫరా నిలిచిపోనుందన్నారు. అన్ని పంచాయతీల కార్యదర్శులు,

ప్రత్యేక అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని స్థానికంగా నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## 30న రేగొండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన జాతర సభ

* జనాన్ని తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలినేని లింగారావు ప్రణాళికలు



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి:** లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారా యణ రావు నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా శ్రమిస్తు న్నారు. ఈ క్రమంలో ఏప్రిల్ 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన జాతర సభను నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేసింది. జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోలినేని లింగారావు గ్రామాల్లో పర్యటిస్తూ..జనాన్ని తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులను సమాయత్తం చేస్తున్నారు. కడియం కావ్య గెలుపే లక్ష్యంగా, ఆయన రూపొందిస్తున్న ప్రణాళికలు మొగుళ్లపల్లి మండలంలో ఫలించే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కేసముద్రం, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** పూర్వ విద్యార్థుల సమ్మేళనంమండలంలోని గీతాంజలి హైస్కూల్లో 1999 -- 2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం గీతాంజలి హైస్కూల్ లో నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, గురుజాల శేఖర్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, పాము స్వామి, పుడకంటి సతీష్, బూర స్వప్న, జోష్ణ, తోకల శ్రీలత, సింగారపు కవిత, తమ్ముడు బోయిన రాజు, నాన్నబాల రమేష్, డోలి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

* టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు,మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

**రఘునాథపల్లి, ఏప్రిల్ 28( ప్రజాజ్యోతి) :** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు,మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బండి కుమార్ మనుమరాలు సారీ ఫంక్షన్ మండల కేంద్రంలోని ఎల్బీబీ ఫంక్షన్ హాల్లో జరగగా ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యురాలు ధోనికెల రమాదేవి,కోళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు చిన్న వెంక రెడ్డి

నేరేడుచర్ల ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)

నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో ఆదివారం రోజున బి ఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెసులోకి భారీ చేరికలు జరిగాయి సోమవరం



గ్రామం నుండి బి ఆర్ఎస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోనికి చేరడం జరిగింది నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంక రెడ్డి సమక్షంలో బి ఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సోమవరం కాంగ్రెస్ గ్రామ కమిటీ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులందరూ ఏకం కావాలి

138వ మేడేను విజయవంతం చేయండి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి:

138వ మే డే విజయవంతం కొరకై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోడ పోస్టర్లు కరపత్రాలు ఆదివారం రోజు కొండమల్లెపల్లి అమాలి కార్మికుల



అడ్డా వద్ద ఆవిష్కరించారు.. అనంతరం వారు మాట్లాడుతూ... 138వ మే డే విజయవంతంకై శ్రమజీవులుఐక్యంగా ఊరు వాడ కంపెనీ కారా□నా. ఐకెపి రైస్మిల్స్ గూడౌన్స్ సంఘటిత, అసంఘటిత, ప్రభుత్వ రంగ సంస్థలలో ఎర్ర జెండాలు ఎగురవేసి.చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించాలని.కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు 1886లో పని గంటల తగ్గింపుకై జరిగిన వీరోచిత పోరాటంలో చికాగో అమరవీరుల నెత్తురు చిందించిన చరిత్ర ప్రపంచవ్యాప్తంగా మరువలేమన్నారు.ఆనాడు పని గంటలు తగ్గింపుకై పోరాటాలు చేసి సాధించుకున్నమని.నేడు ఆ హక్కులను కాపాడుకోవడానికి మళ్లీ పోరాటాలు చేయవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు.. మే 1న.చికాగో అమరవీరుల వారోత్సవాలు కార్యక్రమాలు విజయవంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జూలూరి వెంకటరాములు మండల కార్యదర్శి వెంకటయ్య, రామావత్ సోమ్ల, అందుగుల శేఖర్,వెంకటయ్య, బి. శేఖర్, రామావత్ శంకర్,హాతిరం, నందు, శ్రీను మంగ్త తదితరులు పాల్గొన్నారు.

# తడకమళ్ల హైస్కూల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మిర్యాలగూడ, ఏప్రిల్ 28, ( ప్రజా జ్యోతి ):

మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో స్థానిక జడ్.పి. హైస్కూల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా




నిర్వహించారు.1993-94 లో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు 30 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. ఆనాటి మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. 30 సంవత్సరాలలో ఎవరెవరు ఎక్కడ జీవితంలో స్థిరపడ్డారో తెలుపుకున్నారు. ఆనాటి ఆ స్నేహమానంద గీతం... ఆ జ్ఞాపకాలన్నీ మధురాతి మధురం అంటూ ఆటపాటలతో బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో కొమ్ము సైదులు, మల్లారెడ్డి,రమేష్,జానకి రెడ్డి,ప్రభాకర్, లలిత, శోభ, సంధ్యారాణి, లక్ష్మి, శ్రీదేవి, నాగమణి,ఆదిలక్ష్మి, మంజుల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నంది పహాడ్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా రవిరాల ప్రకాష్, దోర్నాల శ్రీనివాస్

మిర్యాలగూడ, ఏప్రిల్ 28, ( ప్రజా జ్యోతి ):

పద్మశాలీలు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని పద్మశాలి సంఘం నాయకులు పిల్లలమర్రి రవికుమార్, తిరందాసు వేణు, పున్న రాములు, నామని సత్యనారాయణలు పేర్కొన్నారు.ఆదివారం మిర్యాలగూడ మండలం నందిపాడ్ గ్రామంలో జరిగిన పద్మశాలి సంఘం ఎన్నికల్లో వారు పాల్గొని మాట్లాడారు.అందరూ కలిసి సంఘం బలోపేతానికి పాటుపడాలని పిలుపునిచ్చారు.అనంతరం నందిపహాడ్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడి గా రావిరాల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా దోర్నాల శ్రీనివాస్,కోశాధికారిగా ఆంజనేయులు లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ సభ్యులు గోవింద్ రెడ్డి, చిలుకూరి బాలు,శ్యాం, భావండ్ల పాండు, స్టీరింగ్ కమిటీ సభ్యులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలి: తీన్మార్ మల్లన్న

గ్రాడ్యుయేట్లను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ

మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):

పట్టభద్రుల ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని ఖమ్మం,వరంగల్,నల్లగొండ గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్)కోరారు.ఆదివారం సూర్యాపేటలోని మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి మద్దతు కోరుతూ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా పోటీలో నిలబడుతున్నానని తెలిపారు.వచ్చే నెల 27న జరిగే గ్యాడ్యుయేట్ ఎన్నికలలో సూర్యాపేట,తుంగతుర్తి నియోజక వర్గాల నుండి ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని కోరారు.రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశీస్సులతో మే 3న నల్లగొండలో నామినేషన్ వేయబోతున్నట్లు తెలిపారు.నామినేషన్ కార్యాక్రమంలో కాంగ్రెస్



కార్యాకర్తల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ప్రజలను మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడేట్లు దొరికే పరిస్థితి లేదని మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాబోయే గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.మే 3న నిర్వహించే నామినేషన్ కార్యాక్రమనికి సూర్యాపేట,తుంగతుర్తి ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యాకర్తలు పాల్గొంటారని వెల్లడించారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రతి ఓటరును కలిసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తదని,చేసేది చెప్తుందని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు.

# వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

మిర్యాలగూడ, ఏప్రిల్ 28, ( ప్రజా జ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని కాలాల్ వాడ లో ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆగమశాస్త్ర నియమాలను అనుసరించి పండితుడు శ్రీ లక్ష్మీ గణపతి శాస్త్రి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా నెలకొన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం శిథిలావస్తకు చేరడంతో దాని స్థానంలో నూతన ఆలయాన్ని పునర్నిర్మించేందుకు దాతల సహకారంతో శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కోల సైదులు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్,చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జాస్తి జయశంకర్, గాయం ఉపేందర్ రెడ్డి, సాదినేని శ్రీనివాస్, గంట సంతోష్ రెడ్డి, గంగపుత్ర సైదులు ముఖ్య అతిథులుగా హాజరు కాగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, బంటు సైదులు, కోలా రామస్వామి, బంటు వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ బంటు శ్రీనివాస్, బంటు లక్ష్మీనారాయణ, లింగంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ అధిష్టానం నల్లగొండ వైపు చూసేలా... భారీ మెజార్టీతో రఘువీర్ రెడ్డిని గెలిపించాలి :ఎమ్మెల్యే బిఎల్ఆర్

జానారెడ్డి, రఘువీర్ రెడ్డి లతో కలిసి పలు గ్రామాల్లో రోడ్ షో

మిర్యాలగూడ, ఏప్రిల్ 28, ( ప్రజా జ్యోతి ):

ఢిల్లీ పెద్దలు నల్లగొండ వైపు చూసేలా... రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు





రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ )కోరారు.

ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాలలో పలు గ్రామాలలో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ముందుగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని దుర్గమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం, రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపి అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీగా తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని, ఎమ్మెల్యేలకు తోడుగా నియోజకవర్గం అభివృద్ధి కోసం కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తీసుకువచ్చి గతంలో ఎన్నడి లేని విధంగా అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. పెండింగ్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నిటిని పూర్తిచేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు, తాగునీటి సమస్యలు లేకుండా చేస్తానన్నారు. జానారెడ్డి మాట్లాడుతూ గతంలో చలకుర్తి నియోజకవర్గం లో భాగంగా ఉన్న ఉమ్మడి దామరచర్ల మండలంలో అభివృద్ధి చేసిన ఘనత తనదేనన్నారు. తనను ఆదరించినట్లే తన కుమారుడ్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి దామరచర్ల మండలంలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారని అన్ని వర్గాలను అభివృద్ధి చేసింది ఇందిరమ్మ అని అన్నారు. తిరిగి ఇందిరమ్మ రాజ్యం రావాలంటే, కాంగ్రెస్ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బాలు నాయక్,గాజుల శ్రీనివాస్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నిప్పుల కుంపటిలా నాంపల్లి...


రాష్ట్రంలోనే 45.4 అత్యధిక ఉష్ణోగ్రత నమోదు

-భానుడు భగభగ.. -మనిషి శరీర ఉష్ణోగ్రత 37 డిగ్రీలు

-మరో మూడు, నాలుగు రోజులు అధిక ఉష్ణోగ్రత ప్రభావము

నాంపల్లి,ఏప్రిల్,28(ప్రజా జ్యోతి):

నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో ఆదివారం నిప్పుల కుంపటిలా రాష్ట్రంలోనే 45.4 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదయినట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నాంపల్లిలో భానుడు భగభగమంటూ తన విశ్వరూపాన్ని చూపిస్తున్నాడు. ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రత కావడం మొదటిసారని అధికారులు, ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఉదయం నుంచి వేడి తీవ్రత కనిపిస్తుంది.మధ్యాహ్న సమయానికి తీవ్రత తారస్థాయికి చేరుకుంటుంది. నిప్పుల కుంపటిలా సూర్యకిరణాలు తమ ప్రభావాన్ని చూపుతున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.చాలా ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపారు.మానవుని శరీరం యొక్క ఉష్ణోగ్రత 37 డిగ్రీలు వద్ద ఉంటే శరీరంలో జరగవలసిన జీవ రసాయన ప్రక్రియలు యధావిధిగా జరుగుతాయి.37 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే సమస్యలు మొదలౌతాయి.ఇప్పటికే అధిక వేడికి కొన్ని ప్రాంతాలలో వడ దెబ్బకు తట్టుకోలేక మృతి చెందారు. రేపు, ఎల్లుండి మరింత ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే వెల్లడించింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మరి అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళొద్దని సూచించారు.ఏప్రిల్, నెలలోనే ఉష్ణోగ్రత ఇలా ఉంటే, వచ్చేనెల ఎలా ఉంటుందని అధికారులు, స్థానికులు వాపోతున్నారు. ఇందుకు ప్రధాన కారణం వాతావరణంలో జరిగే మార్పులే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు అనుకుంటున్నారు. ప్రజలు అధిక నీరు తీసుకోవాలని, నీడ పాటున ఉండాలని, అధికారులు సూచించారు.




# ఆవిష్కర్త తొలి పాట రిలీజ్

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రనికి చెందిన ప్రవీణ్ కుమార్ బొగ దర్శకత్వంలో అవని క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న "ఆవిష్కర్త" సినిమా తొలి లిరికాల్ సాంగ్ ఆదివారం రోజున హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో మామిడి






హరికృష్ణ చేతుల మీదుగా రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాటను ప్రివ్యూ థియేటర్ల ప్రదర్శించారు. ఈ పాటను ప్రజలు వీక్షించి అబినందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఈ సినిమా ప్రేక్షకుల ఆదరాబిమానాలు పొందాలని ఆశర్వదించారు. ఈ కార్యక్రమంలో ఈ సినిమా డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ బొగ, నిర్మాత రుద్ర నవిన కెమెరామెన్ ఉపేంద్ర సూరపల్లి, మ్యూజిక్ డైరెక్టర్ విజయ కురాకుల లిరిక్స్ రైటర్ గోపికృష్ణ శాకపూరి సినిమా నటినటులు పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ దేవి దేవాలయ పునర్నిర్మాణ కమిటీ ఎన్నిక

అధ్యక్షులు కట్కూరి పాండురంగం గౌడ్

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని శ్రీ నల్ల పోచమ్మ దేవి దేవాలయ పునర్నిర్మాణ కమిటీ



ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కొయ్యడ నర్సింహా గౌడ్ గునిగంటి మల్లేష్ గౌడ్ తండ వెంకటేష్ గౌడ్ అధ్యక్షుడు కట్కూరి పాండురంగం గౌడ్ ఉపాధ్యక్షుడు డబ్బికార్ సహేష్ భోగ చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి బొడిగే లింగం గౌడ్ సహాయ కార్యదర్శిలు మంగళపల్లి రాజారమేష్ నక్క సత్యనారాయణ వంగురి పాండు కోశాధికారి మటూరి రామకృష్ణ సభ్యులు చెరుకు అంజయ్య గౌడ్ తండ రమేష్ గౌడ్ రాపడి జంగారెడ్డి మక్తల కృష్ణగౌడ్ రెపక జగన్ గుప్త తండ నర్సింహా గౌడ్ దొడ్డమోని ప్రభాకర్ బిజిలి కుమార్ శెట్టి శ్రీనివాస్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ చింతల ఓం ప్రకాష్ బింగి పాండు గౌడ్ చేరాల చిన్న నర్సింహా కుక్క కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పార్టీలో చేరడంపై అసహనం వ్యక్తం చేసిన మున్సిపాలిటీ చైర్మన్ వెంకటేష్

భువనగిరి,ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):

భువనగిరి పట్టణంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం లో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్ మాట్లాడుతు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి



వ్యతిరేకంగా పని చేసి పార్టీ ని సర్వనాశనం చేసిన భువనగిరి నియోజక వర్గనికి చెందిన గోదా,రాహుల్ గౌడ్,గోదా శ్రీనివాస్,చందుపట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ లు కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మరియు లోకల్ నాయకత్వానికి తెలియకుండా గాంధీభవన్ లో పార్టీ లో చేరడం పై విరుచుకుపడ్డారు వెంటనే వారిని పార్టీ నుండి భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేసారు.ఈ సమావేశం లో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,ఎండీ అవేస్ చిస్తీ ఎలిమినేటి మాధవ రెడ్డి చిక్కుల వెంకటేష్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్వేషం కావాలా? మానవహితం కావాలా?

– భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ యోగేందర్ యాదవ్



ప్రజాజ్యోతి, నిజామాబాద్. విద్వేషానికి, మానవహితానికి మధ్య జరుగుతున్న పోరే 18వ పార్లమెంటు ఎన్నికలు అని భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ యోగేంద్ర యాదవ్ అన్నారు, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి నిజామాబాద్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రమ లోని న్యూ అంబేద్కర్ భవనములో నిర్వహించిన సదస్సు "పార్లమెంటు ఎన్నికలు–ఓటర్ల బాధ్యత" అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మత విద్వేషాలు రెచ్చగొట్టే భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకమైన పవనాలు వీస్తున్నాయని, వారు ఎక్కువగా ఆశలు పెట్టుకున్న రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, హర్యానా, గుజరాత్ రాష్ట్రాలలో కూడా ఓటర్ల నాడిని చూస్తే సగానికి పైగా సీట్లలో ఇండియా కూటమి అభ్యర్థులు గెలవబోతున్నారని జోష్యం చెప్పారు . తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే తెలంగాణ ఓటర్లు ఒక నియంతను తొలగించుకున్నారని, ఇంకొక నియంతకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ దేశ ప్రజలకి బిజెపి యొక్క అసలు రంగు అర్థమైంది అని వారు మరోసారి వస్తే రాజ్యాంగాన్ని మరియు దేశ ప్రజాస్వామ్యాన్ని తొలగించి మత విద్వేషాలతో కూడిన సొంత రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టబోతున్నారని అందుకోసమే వారిని పక్కన పెట్టాలని ప్రజలందరూ నిర్ణయించుకున్నారు ,అని నిజామాబాదులో కూడా ఇండియా కూటమి అభ్యర్థి గెలవబోతున్నాడు అని దానికోసం కార్యకర్తలు ప్రజాస్వామ్య సంఘాల ప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లి వాస్తవాలు ఏమిటి? అబద్ధాలు ఏమిటి? తెలియచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి డాక్టర్ రవీంద్రనాథ్ సూరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్ జాతీయ నాయకులు కిరణ్, ప్రొఫెసర్ సుకుమార్, నర్ర రామారావు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, షేక్ హుస్సేన్ కో కన్వీనర్, కె రామ్మోహన్రావు మల్లు స్వరాజ్యం ట్రస్టు కన్వీనర్, భాస్కర్ ,నరసింహులు డాక్టర్ రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి మృతిచెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి





మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 28 ఈతకు వెళ్లి మృతి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి జిల్లా గోసంగి సంఘం అధ్యక్షుడు గంధం రాజేష్ పేర్కొన్నారు.మాక్లూర్ మండలం ఒడ్యాట్ పల్లి చెరువులో గత పది రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో పడి ముగ్గురు యువకులు మృతిచెందిన విషయమై ఆదివారం గోసంగి సంఘం జిల్లా అధ్యక్షులు గంధం రాజేష్ బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన మిషన్ కాకతీయ లో భాగంగా చెరువులో పూడిక పనులలో పెద్ద పెద్ద గుంతలు తీసి వదిలేసారని వాటిలో నీరు నిండి ఒక బాలుడితో పాటు ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారని బాధిత కుటుంబాలకు ఒక్కరే కొడుకులు కావడంతో వృద్ధాప్యంలో ఆసరాగా నిలవాల్సిన కొడుకులు మరణించడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారికీ ప్రభుత్వం ఆదుకొని 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షులు గంధం గంగాధర్,ఎడపల్లి మండల అధ్యక్షుడు సాదుల్ల వీరేశం, డోంకేశ్వర్ మండల అధ్యక్షుడు సిరిగిరి గంగ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను నమ్మి కష్టాలు తెచ్చుకున్నాం..?

– పడిగల రాజేశ్వరరావు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 28 గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలు నమ్మి మోసపోయామని సదాశివనగర్ మండలం ధర్మ రావు పేట గ్రామానికి చెందిన వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు శనివారం సదాశివనగర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ధర్మారావుపేట్ కుప్రియాల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వీధిలో తిరుగుతున్న బి ఆర్ ఎస్ నాయకులు చూసిన వృద్ధులు సదాశివనగర్ మండలం మాజీ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు చూసి దగ్గరికి పిల్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పెట్టే కెసిఆర్ ని నమ్మక రేవంత్ రెడ్డి మోసం మాటలు విని కాంగ్రెస్కు ఓటు వేశామని ఇప్పుడే అర్థం అవుతుంది అని ఇకపై నమ్మే పరిస్థితి లేదని వారు ఆవేదనగా చెప్పారు మాకు 4000 పింఛన్ ఇస్తానని మోసం చేశాడని అంతే కాకుండా తనకు నాలుగు ఎకరాల భూమి ఉందని రైతుబంధు ప్రారంభమైన రెండు నెలలకు కానీ తన డబ్బులు రాలేదని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు అంతే కాకుండా రెండు లక్షల రుణమాఫీ పండించిన పంట 500 బోనస్ కల్యాణ లక్ష్మికి తులం బంగారం తో పాటు ముసలి మహిళలకు పింఛన్ ఇస్తామన్నమాట మోసమనితేలిపోయిందన్నారు ఇక ఎవ్వరు చెప్పిన కాంగ్రెస్ పార్టీ నమ్మేది లేదని వృద్ధులు కారకండి తెలిపారు ఇప్పటికే రాష్ట్రంలో ఎంతో మంది రైతులు పిట్టల రాలినటువంటి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. బిడ్డ మీరు కేసీఆర్ తరపున వచ్చారు కాబట్టి ప్రచారం చేసి వెళ్ళండి తాము తప్పకుండా ఓటేస్తామని భరోసా ఇచ్చారు. అంతకు ముందు కుపిర్యాల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్తు కో ఆప్షన్ నెంబర్ మొయినుద్దీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిగేల రాజేశ్వరరావు, శ్రీను నాయక్, గడీల భాస్కర్, బద్దం శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్ రావు, సాయ గౌడ్, మార్కంటి బుచ్చయ్య, కుమ్మరి లింగం, ఉమర్, భూపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీతో కదం తొక్కినా కాంగ్రెస్ శ్రేణులు

– కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం – ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



నాగిరెడ్డిపేట ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కు మద్దతుగా ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో మండలంలో ఆయా గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డును చూపిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు విర తిలకం దిద్ది బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంద రోజుల్లో అమలు చేసి ప్రజల నుంచి మన్నలలు పొందాడని పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేస్తె భారత రాజ్యాంగం కల్పించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు తొలగించడమే కాకుండా భారత రాజ్యాంగానికి సైతం ప్రమాదం పొంచి ఉందని అయన ఓటర్లకు సూచించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి ,విఠల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అకిడి గంగారెడ్డి,షాహిద్ పాషా,ఇమాం,కలిం,సంతోష్, ఎల్లారెడ్డి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష సామాజిక శక్తులను గెలిపించండి

– కామారెడ్డి జిల్లా ఎంసీపీ(యు) కార్యకర్తల సమావేశం






కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 28 నియంతృత్వ కార్పొరేట్ సంపన్న ఫాసిస్టు బిజెపి ని దాని మిత్రపక్షాలను ఓడించింది.వామపక్ష సామాజిక శక్తులను గెలిపించండి కామారెడ్డి జిల్లా యంసిపిఐ(యు) కార్యకర్తల సమావేశంలో యంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) కామారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బండారి మహిపాల్గారి అధ్యక్షతన విజ్ఞాన బారతి కాలేజీ ఆవరణలో జరిగింది. ఈ సమావేశం తొలుత ప్రజా ఉద్యమాల్లో మరణించిన కామ్రేడ్స్ అందరికీ, ఉక్రెయిన్, రష్యా దాడుల్లో, పాలస్తీనా పై ఇజ్రాయెల్ అక్రమ దాడుల్లో మరణించిన వారికి పాలకుల ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాల వలన ఆత్మహత్యలు చేసుకుని మరణించిన యువతకు, రైతులకు సమావేశం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించనైనది.అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో యంసిపిఐ(యు) పార్టీ తెలంగాణ రాష్ట్రం లో వరంగల్, చేవెళ్ల, నల్గొండ, పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తున్నది అని పోటీ లో ఉన్న అభ్యర్థులు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు రైతు, యువజన, విద్యార్థి సంఘాల రాష్ట్ర ప్రధాన బాధ్యతల్లో ఉండి ప్రజా పోరాటాల్లో ముందు పీటన నిలబడి పని చేస్తున్న నీతి నిజాయితీ, క్రమశిక్షణ కలిగిన ప్రజా ఉద్యమ కారులు అని అన్నారు.యంసిపిఐ(యు) భాగస్వామ్య బహుజన లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థులు భువనగిరి లో, నిజామాబాద్, ఖమ్మం, మహబూబాబాద్ లో పోటీ చేస్తున్నారు అని వీరి విజయాన్ని కోరుతూ క్షేత్ర స్థాయిలో ప్రచారం జరుగుతోంది అని ప్రజలు ఆదరించి గెలిపించాలని అన్నారు.కేంద్రంలోని బిజెపి దాని కి మద్దతు ఇస్తున్న పార్టీలను చిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు.బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ 10 సంవత్సరాల కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది అని డాలర్ ముందు రూపాయి విలువ దినం దినం దిగజారుతున్న ద్రవ్యోల్బణం పెరిగి నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు బాగా పెరిగి అనేక సమస్యల్లో దేశం దిగజారుతున్న ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం విశ్వ గురువు పేరుతో ఊరేగుతున్న తీరు జుగుప్సాకరంగా ఉందని అన్నారు.యావత్ ప్రభుత్వ రంగం ప్రైవేటు శక్తులకు దారాదత్తం చేస్తు అత్యంత కీలకమైన రక్షణ రంగంలో కూడా 4 సంవత్సరాల ఒప్పందం పేరుతో అగ్ని పథ్ సైనిక నియామకాలు చేపట్టడం,రక్షణ రంగం లో విదేశీ పెట్టుబడిదారులకు పెట్టుబడుల కు అనుమతులు ఇవ్వటం,విశాల రైల్వే రంగాన్ని కూడా ప్రైవేటీకరణ చేయడం, విమానయానం, నౌకాయానం, సముద్ర జలాంతర్గాములు సైతం ప్రైవేటు శక్తులకు దారాదత్తం చేయటం, ప్రకృతి సంపద అయిన అటవీ సంపదను మొత్తం ఆదాని, అంబానీ లకు కట్టబెట్టిన తీరు అందుకోసం దేశ ప్రజల ప్రయోజనాలను మొత్తం తాకట్టు పెట్టడం, వ్యవసాయ రంగంలో రైతు వ్యతిరేక చట్టాలను,44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడు లుగా మార్చి కార్మిక, రైతు వ్యతిరేక కార్పొరేట్ సంపన్న వర్గాల కు దేశ సంపదను దారాదత్తం చేయటం ప్రశ్నించిన వారిపై దేశద్రోహం, రాజద్రోహం,ఉపా చట్టాలను పెట్టి , జైల్లో పెట్టడం, ప్రతి పక్షాల పై ఈడి, ఐటీ, సిబిఐ దాడులు చేసి జైళ్ళలో పెట్టడం చేస్తున్నది అని తన ప్రజా వ్యతిరేక విధానాలను కప్పి పుచ్చు కోవడం కోసం మత విద్వేషం లను రెచ్చగొట్టే చర్యలకు దిగటం తాము అధికారంలోకి వస్తె రిజర్వేషన్లు రద్దు చేస్తాం అని, ముస్లిం లను వెళ్ళగొట్టుతాం, రాజ్యాంగంను రద్దు చేస్తామని దేశంలో విభజన రాజకీయం చేస్తున్న బిజెపి ని, కార్పొరేట్ సంపన్న వర్గాల ను బలపరిచే పార్టీలను ఓడించి యంసిపిఐ(యు) బి యల్ యఫ్ అభ్యర్థులను వామపక్ష, లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం యంసిపిఐయు జిల్లా కార్యదర్శి మాలోతు జబ్బర్ నాయక్ గారు మాట్లాడుతూ 138 వ ప్రపంచ కార్మిక పర్వ దినం "మేడె" ను గ్రామ గ్రామం లో పెద్ద ఎత్తున జరుపాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రమేష్ నర్సింలు సుజాత భార్గవి స్వామి శేఖర్ జిల్లా నాయకులు నరసరావు నరసింహులు రాజు తోపాటు వివిధ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



రాజంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 28:– కామారెడ్డి నియోజకవర్గం రాజంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ సౌమ్య నాగరాజు, ఆరేపల్లి మాజీ సర్పంచ్ కొమ్ము యాదగిరి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అలాగే వార్డు సభ్యులు కమ్మరి శ్రీను కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి శ్రీ షబ్బీర్ అలీ,సురేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజంపేట మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై , కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఆలోచించి కాంగ్రెస్ పార్టీ లో చేరామని తెలిపారు.జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి

– తాడ్వాయిలో విధులు నిర్వహించడానికి



కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):– తాడ్వాయి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ (50 ) శనివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్ గౌడ్ తాడువాయి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు .ఆయన విధులు నిర్వహించడం కోసం తన కారులో రాత్రి 11 గంటల 45 నిమిషాలకు ఇంటి నుంచి బయలుదేరారు .తాడ్వాయి శివార్లోకి రాగానే కెనాల్ వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే గమనించిన స్థానికులు ఆయనను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే డాక్టర్లు మెరుగైన వైద్య చికిత్సల కోసం అంబులెన్స్ లో హైదరాబాద్ కు తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలోని మృతి చెందాడు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయడంతోనే లారీకి ఢీ కొట్టుకుని హెడ్ కానిస్టేబుల్ మృతి చెందినట్లు ఏఎస్ఐ సంజీవ్ తెలిపారు .మృతుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

– మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 28 సదాశివ నగర్ మండలం వజ్జేపల్లి తండాకు చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ సర్దార్ నాయక్ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి బారాస నాయకులు పరామర్శించారు ఈ సందర్భంగా ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు ఎలాంటి ఆందోళన చెందవద్దని వైద్యులు సూచించిన విధంగా మందులు వాడుకోవాలని మాజీ ఎమ్మెల్యే జాజాలసురేందర్ సూచించారు సురేందర్ తో పాటు జహీరాబాద్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాజీ ఎమ్మెల్యే బి జనార్దన్ గౌడ్ ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ ప్రతాపరెడ్డి సదాశివనగర్ మండలం మాజీ జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బజాజ్ ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ



బాల్కొండ, ప్రజా జ్యోతి బాల్కొండ లోని నెహ్రూ కాలనీలో పార్థే పోశెట్టి అనారోగ్యం కారణంగా చనిపోవడంతో బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్మూర్ బ్రాంచ్ తరపున 9,04,845/– రూపాయల చెక్కుని నామిని అయినటువంటి పార్థే లక్ష్మికి బాల్కొండ ఎంపీపీ ఎనుగంటి లావణ్య–లింగా గౌడ్ మరియు రీజనల్ మేనేజర్ డి అంజన్న చేతులమీదుగా చెక్కు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సిరుకంటి సాగర్ యాదవ్,మేనేజర్ మోహన్ గుజరాతి,అడ్వైజర్ అవునూరి అంజయ్య మరియు బొజిగొల్ల ఎర్రన్న పాల్గొన్నారు.

## మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం



నాగిరెడ్డిపేట ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని బీజేపీ మండల అధ్యక్షుడు సత్యబోయిన శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 న అందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గం లో నిర్వహించే భారత ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు హన్మాండ్లు ,శ్రీనివాస్,రాజాగౌడ్,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

– జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 28. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రంలో మౌలిక వసతులు కల్పించవలసిందిగా జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఆదివారం సదాశివ నగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి లో కొనసాగుతున్న పలు కొనుగోలు కేంద్రాలను, సదాశివ నగర్ లోని పద్మావతి ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పుంజుకున్నదని ఇప్పటివరకు ఒక లక్ష 20వేల మెట్రిక్ టన్నుల కు పైగా ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. కేంద్రం నిర్వాహకులు నాణ్యత ప్రమాణాల మేరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి తూకం వేసిన వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు . ట్యాబ్ ఎంట్రీలు త్వరితగతిన పూర్తిచేసి నిర్దిష్ట గడువులోగా రైతులకు డబ్బు అందించాలని సూచించారు. వడగాలులు వి వేళ నీడ, మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. టోకెన్ వారిగా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు సంయమనం పాటించాలని, వృద్ధ రైతులు ధాన్యం కుప్పల వద్ద ఉండవద్దని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ రైసును మరాడించి నిర్దిష్ట గడువులోగా భారత ఆహార సంస్థకు అందజేయాలని రైస్ మిల్ యజమానికి సూచించారు.

## షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 28. ఆదివారం కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్, మరియు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు పండ్ల రాజు,బిఆర్ఎస్ కార్యకర్తలు సుమారు 500 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని, బిఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీ లను ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పడం కాయమని, సురేష్ శెట్కార్ ని గెలిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలోని కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్వాడి టీచర్ అవార్డు అందుకున్న కృష్ణవేణి

శివంపేట ప్రజాజ్యోతి: శివంపేట మండల కేంద్రానికి చెందిన అంగన్వాడి టీచర్ కృష్ణవేణి ఉత్తమ అంగన్వాడీ టీచర్ అవార్డు అందుకున్నారు,సిడిపిఓ హేమ భార్గవి అధ్యక్షతన నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ 44వ వార్షికోత్సవ వేడుకలు



శనివారం నర్సాపూర్లో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో విశేష సేవలు అందిస్తున్న 9 మంది అంగన్వాడి టీచర్లను ఉత్తమ అంగన్వాడి టీచర్లు ఎంపిక చేయడం జరిగింది,ఎంపికైన 9 మంది టీచర్లలో శివంపేట అంగన్వాడి టీచర్ కృష్ణవేణి ఒకరు,రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ డైరెక్టర్ కాంతి వెస్లీ చేతుల మీదుగా శనివారం అవార్డు అందుకున్నందుకు కృష్ణవేణిని పలువురు ప్రజప్రతినిధులు, నాయకులు అధికారులు, అభినందించారు, ఈ సందర్భంగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ అవార్డు అందుకున్న కృష్ణవేణి మాట్లాడుతూ,,,,,, తను చేసిన సేవలు గాను నర్సాపూర్లో జరిగిన కార్యక్రమంలో తనకు ఉత్తమ అంగన్వాడి టీచర్ అవార్డు అందించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు,అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని తనకు అవార్డు రావడానికి సహకరించిన సిడిపిఓ ఉమా భార్గవి,ఐసిడిఎస్ అధికారులకు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

## వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం

జగదేవపూర్, ఏప్రిల్28(ప్రజాజ్యోతి): మెదక్ ఎంపిగా బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని బిఆర్ఎస్ తిగుల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే వెంకట్రామిరెడ్డి గెలుపుకు శ్రీరామ రక్ష అని వివరించారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్ అభివృద్ధిలో నంబర్ వన్ గా నిలిపారని పేర్కొన్నారు. రింగురోడ్లు, హాస్పిటల్ సదుపాయాలు, ఎడ్యుకేషన్ హబ్, సమీకృత భవనాలు ఇలా కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువు తప్ప అభివృద్ధి లేదని, రైతులు పంటలు ఎండి తెల్లముఖాలు వేసుకుని ఉన్నారని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పొలాలను సందర్శించిన పాపన లేదన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడుతుందని, బిఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కించుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు ప్రజా సేవకుడు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్, బిజెపి నేతలు ఎన్ని నాటకాలు ఆడిన వెంకట్రామిరెడ్డి గెలుపును అడ్డుకోలేరని అన్నారు. గెలుపు పక్క అని ఇక మిగిలింది మెజారిటీ అని స్పష్టం చేశారు. వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త సైనికులా పనిచేయాలని కోరారు. తిగుల్ గ్రామంలో మెజారిటీ తప్పకుండా వస్తుందని చెప్పారు.



## బీఆర్ఎస్ కు జై కొడుతున్న ప్రజలు

తొగుట ఏప్రిల్28 (ప్రజా జ్యోతి) తెలంగాణ కు కేసీఆరే శ్రీ రామ రక్ష అని, కేసీఆర్ పాలన లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.మెదక్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మండలంలోని గోవర్ధన గిరి లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. స్థానిక హనుమాన్ దేవాలయం లో వెంకట్రామరెడ్డి ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో 6 గ్యారంటీలు, 420 హామీల పేర అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు



నెరవేర్చక పోగా, ఉన్న కరెంటు, తాగు, సాగునీటి కష్టాలు మొదలయ్యాయని పేర్కొన్నారు.. ఉప ఎన్నికల్లో మాయ మాటలు చెప్పిన రఘునందన్ రావు కు అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని, ఆయన మాటలు నమ్మవద్దన్నారు..మాజీ కలెక్టర్ గా పనిచేసిన వెంకట్రామారెడ్డి ప్రజా సేవ కోసం వొస్తున్నారని, ఆశీర్వదించాలని కోరారు. గెలిచిన 30 రోజుల్లో 100 కోట్ల తో ట్రస్టు ఏర్పాటు చేసి యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని , యువత గ్రహించాలన్నారు.. సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కు కాంగ్రెస్, బీజేపీ లు దోఖా చేసాయని పేర్కొన్నారు. బీజేపీ హయాంలో పేదలకు ఒరిగిందేమి లేదని, డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర ధరలు పెరిగాయన్నారు..నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాలో వేస్తామని మోసం చేశారన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య మాట్లాడుతూ ఎవరిని అడిగినా కాంగ్రెస్ హయాంలో నీళ్లు, కరెంట్ రావడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లం, కో ఆప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు నంట పరమేశ్వర్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, తగరం అశోక్, సూరంపల్లి స్వామి, బూత్ కమిటీ అధ్యక్షుడు గడ్డం రాఘవులు, నాయకులు దుబ్బాక కనకయ్య, ఐలయ్య, రమేష్, పరమేష్ గ్రామ యూత్ అధ్యక్షులు మండల కుమార్, నంట. సతీష్ రెడ్డి, మండల. లింగం, పాల్గొన్నారు

# ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు

### ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

### జిల్లా సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటి

మెదక్ ప్రజాజ్యోతి : సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికల నియమావళి లో బాగంగా గా ఆదివారం ఐ డి ఓసీ లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లాఎస్పీ డా: బాలస్వామి, జిల్లా ఎన్నికల







నోడల్ అధికారులు , పోలీస్ అధికారులు తో ఎన్నికల ఏర్పాట్లు పై సమీక్ష నిర్వహించారు . ఈ సమీక్ష లో కేంద్ర ఎన్నిక సంఘం నియమించిన జిల్లా సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటి , వ్యయ పరిశీలకుడు సునీల్ కుమార్ రాజ్వాన్షి ,జిల్లా పోలీస్ పరిశీలకుడు డి ఐ జి రామేశ్వర్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఎన్నిక ల ప్రక్రియ, ఎన్నికల ఏర్పాట్లను ,జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ , జిల్లా ఎస్పీ , పరిశీలకులకు జిల్లా ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. జిల్లా లో ఉన్న పోలింగ్ కేంద్రాల,మండలాల వారీగా , మున్సిపాలిటీ లా వారీగా ,గ్రామాల వారీగా , సమస్యాత్మకం గా ఉన్న పోలింగ్ కేంద్రాలు,జిల్లా జనాభా ప్రకారం , ఓటర్లు వివరాలు , పోటీ చేసే రాజకీయ పార్టీలు, స్త్రీ),పురుష నిష్పత్తి, థర్డ్ జెండర్ జనాభా , వయస్సు ల వారీగా ఉన్న ఓటర్ల వివరాలు , ఎపిక్ కార్డ్ వివరాలు, జిల్లా లో 100 శాతం ఎపిక్ కార్డ్ లు పూర్తి వివరాలు ,ఓటర్ స్లిప్ పంపిణీ ,సి – విజిల్,1950 పిర్యాదులు,పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులు, సెక్టర్ అధికారులు ,రూట్ అధికారుల వివరాలు, ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు,పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్ట్%శీ%గ ,ఈవీఎం , వీవి పాట్ ల స్టామర్ధ్యం , డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ లో ఏర్పాట్లు,అధికారుల వివరాలు,ప్రత్యేక టీమ్ లు ,పోస్టల్ బ్యాలెట్,ఎంసీఎంసీ లో వచ్చిన పిర్యాదులు,పరిష్కారాలు , ఎన్నికల వస్తు సామాగ్రి, వీల్ చైర్స్,పి డబ్ల్యూ వారికి,రవాణా,స్వీప్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు,సీజ్ చేసిన నగదు,మద్యం ఇతర వస్తు సామాగ్రి వివరాలు, సువిదా ఆప్ లో వచ్చిన అనుమతులు , ఇతర వివరాల వంటి కార్యక్రమాలను పరిశీలకుల కు వివరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరిశీలకుల ల కు ,జిల్లా లో ఏర్పాటు చేసిన చేక్ పోస్ట్ వివరాలు ,సీజ్ చేసిన వివరాలు,కేస్ నమోదు వివరాలు,బైండోవర్ చేసిన వివరాలు వివరించారు. ఈ సందర్బముగా కేంద్ర ఎన్నిక సంఘం నియమించిన జిల్లా సాధారణ పరిశీలకుడు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర) ప్రభుత్వ ఉద్యోగులు ఈసిఐ పరిధి లో పనిచేయాలని , అన్ని శాఖల టీమ్ లు సమన్వయంతో కలసి పనిచేయాలని , ఏ ఫ్ఎస్టీ (ఫ్లయింగ్ సర్విలియాన్స్ టీమ్), ఎస్ఎస్టి టీ ,( స్టాటస్టిక్ సెర్విలియాన్స్ టీమ్) వి ఎస్టీ , ( వీడియో సర్విలీయన్స్ టీమ్) వి వి టీ ( వీడియో వ్యూవింగ్ టీమ్ ), వివిధ టీమ్ లా అధికారులు సమన్వయం తో పని చేయాలని, ప్రజాస్వామ్యం లో ఎన్నికలు చాలా గొప్పవి అని ఎన్నికలు ప్రశాంతంగా జరపాలని , . ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా ఖచ్చితమైన కార్యాచరణను అమలు చేయాలని తెలిపారు . పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ ఏర్పాటు పూర్తిచేయాలి తెలిపారు . ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం , ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించాలని తెలిపారు. జిల్లా వ్యయ పరిశీలకుడు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి అనుమతి తోనే ప్రచార సామాగ్రి రవాణా చేయాలని , అధికారులు ఏదైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, పోటీ చేసే అభ్యర్థి ఖర్చు నమోదు చేయాలని, వీడియో కెమెరా లో రికార్డ్ చేయాలని , ప్రతి సంఘటననాను వీడియో ,కెమెరా లో రికార్డ్ చేయాలని, ఓటర్ కు ఎలాంటి సమస్య రాకుండా చూడాలని ,అధికారులు ఓటర్ ల తో ఎటువంటి వాదనలు చేయాకుడదని, ,వివిధ రకాల టీమ్ లు అన్ని ప్రతి రోజు ప్రజా సమావేశాలను గమనించాలని, అన్నారు. జిల్లా పోలీస్ పరిశీలకుడు మాట్లాడుతూ పోలీస్ శాఖ ఎన్నికల విధులను సమర్థవంతగా నిర్వహించాలని,ఎన్నికల్లో పోలీస్ పాత్ర చాలా గొప్పదని,ప్రజలకు పోలీస్ లు మంచి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ చేయాలని,సమాజానికి మంచి సందేశం ఇవ్వలను,పోలీస్ ఇతర శాఖల మధ్య సమన్వయం తో ఉండాలని,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచాలన్నారు.

ఈ కార్యక్రమం లో సిద్దిపేట ఎస్పీ అనురాధ, సంగారెడ్డి ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టరు వేంకటేశ్వర్లు, సిద్దిపేట అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి , గరిమ అగర్వాల్ ఎన్నికల నోడల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్దెర మాటలతో జనాలను ఉద్ధరించలేరు

### తెలంగాణకు కేసీఆర్ శ్రీరామ రక్ష

### రాజీనామా విషయం లో తోక ముడిచిన రేవంత్

### రోడ్ షోలో మాజీ మంత్రి హరీష్ రావు

ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు వేయించికుందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటట్రామి రెడ్డి కి మద్దతుగా చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రోడ్ షోలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉద్దెర మాటలు చెప్పడం తప్ప ...జనాలను ఉద్ధరించింది లేదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ నీ నమ్మి ఓట్లు వేస్తే ప్రజలను నట్టేట ముంచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన లో అన్ని వర్గాల వారు గోస పడుతున్నారు.కేసిఆర్ పరిపాలన లో సంక్షేమం , అభివృద్ధి అందరికీ అందిందని తెలిపారు.కాంగ్రెస్ వాళ్ళ రాగానే కరెంట్ కోతలు, మోటర్ కాలుడు స్టార్ట్ ఐనదన్నారు .పదేళ్ళ బీజేపీ పాలన లో ప్రజల కోసం చేసింది ఏమీలేదని దుయ్యాబట్టారు .బీజేపీ ప్రభుత్వం ధరలు పెంచి ప్రజలపై భారం మోపింది తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మెదలు వంచేది కేవలం బి అర్ ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. హామీల అమలు కోసం అసెంబ్లీ లో కాంగ్రెస్ ప్రభుత్వంను నిలదీస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారిని మోసం చేసింది. రాజీనామా విషయం లో రేవంత్ రెడ్డి తోక ముడిచి పారిపోయిండని ఏద్దేవా చేశారు.రైతులకు 500 బోనస్ ఇస్తామని చెప్పి మాట తప్పారు.వరి కొనుగోలులో తరుగు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లల్లో తరుగు పెట్టాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు .హామీల అమలు కోసం అసెంబ్లీ లో గట్టిగా కొట్లడాలంటే బి అర్ ఎస్ పార్టీ గెలిపించాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి కీ పరిపాలన చేతగాక తిట్ల పురాణం మొదలు పెట్టాడని విమర్శించారు .తెలంగాణ ప్రజలకు కేసీఆరే శ్రీ రామ రక్ష అన్నారు.కాంగ్రెస్ వాళ్ళు కొత్త జిల్లాలను తక్కువ చేయడానికి కమిషన్ వేస్తారట.కొత్త జిల్లాలను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ నీ ఓడించాలన్నారు.





కాంగ్రెస్ పార్టీ పాలన ధరలు పెరిగాయి.కాంగ్రెస్, బీజేపీ పార్టీ లను ఓడించి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు.బీడీ కార్మికులకు కుడా బీజేపీ ప్రభుత్వం జిఎస్టి విధించిందన్నారు . పుర్రె గుర్తు పెట్టీ కాంగ్రెస్ పార్టీ బీడి కార్మికులను ముంచింది.కానీ బీడీ కార్మికులను అదుకున్నది కేవలం కేసిఆర్ మాత్రమేనన్నారు.రేవంత్ రెడ్డి ముస్లిం లను దొఖ చేశాడు. క్యాబినెట్ లో ఒక్క. మైనార్టీ కుడా మంత్రి పదవి ఇవ్వ లేదన్నారు .మెదక్ ఎంపీ గా బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి గెలిపించాలని కోరారు.

సేవ చేసే అవకాశం కల్పించండి: అభ్యర్థి వెంకట్రాంరెడ్డి మెదక్ పార్లమెంటు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కోరారు.బీజేపీ పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు ను దుబ్బాక ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారన్నారు . మెదక్ ప్రాంత అభివృద్ధి కోసం పార్లమెంట్ లో పోరాటం చేస్తా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువత కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పిస్తానన్నారు. ట్రస్టు ను ఏర్పాటు చేసి నిరుపేదల పిల్లల చదువుల కోసం ఫీజులు కట్టి సహాయం చేస్తానన్నారు .రోడ్ షోలో ఏకే గంగాధర్ రావు తదితరులు ఉన్నారు.

## సామాజిక న్యాయ ఎజెండాను అమలు చేయాలి

### –డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

గజ్వేల్ ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ) భారత రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణంగా జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో అసమానతల రూపు మాపడానికి సామాజిక న్యాయ ఎజెండాను అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేసారు.

డిబిఎఫ్ అధ్వర్యంలో చెపట్టిన భారత రాజ్యాంగ ప్రచారోద్యమంలో భాగంగా అదివారం గజ్వేల్ అంబేద్కర్ భవన్ లో కేంద్ర ఎన్నికలు దళితుల అకాంక్షలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చుతమని ప్రకటిస్తు ,రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్దంగా ఇడబ్ల్యు ఎస్ రిజర్వేషన్ లను అగ్రకులాలకు అమలు చేస్తు ,ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనారిటీ ల హక్కులను కాల రాస్తున బిజెపి ని ఓడించాలన్నారు. కుల గణన చేయడం లేదన్నారు.దేశ వ్యాప్త ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ చట్టం చేయాలన్నారు.గత పదేళ్ళుగా కేంద్ర బడ్జెట్ లో దళితుల సమగ్ర అభివృద్ధి కి నిధులు కేటాయించలేదని,స్కాలర్ షిప్ లను ఎత్తివేసెందుకు కుట్ర చెసిందన్నారు. విద్యా,వైద్యాన్ని ప్రవేటికరణ నుండి కాపాడి 20 శాతం చొప్పున నిధులు కేటాయించాలన్నారు.జాతీయ గ్రామిణ ఉపాధి హమి పథకానికి నిధులు



తగ్గిస్తు కార్మిక వ్యతిరేక విధానాలను బిజెపి అవలంభించిందన్నారు.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చెయాలని,41 సిఅర్ పి రద్దు చేసి నిందుతులను కఠినంగా శిక్షించాలన్నారు. భూసంస్కరణలను అమలు చేసి భూమి లేని పేదలకు హక్కు గా భూపంపిణి చేయాలన్నారు. పేదలకు పక్కా గృహలను నిర్మించి ఇవ్వాలని,నిరుద్యోగులకు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,మానవ హక్కుల వేదిక నాయకులు మల్లేశం, వివిధ సంఘాల నాయకులు పి.ఎల్లయ్య,కాశీం,బాస్కర చారి ,సత్తయ్య,కనకప్రసాద్,రాజు,చంద్రయ్య ,న్యాయవాది బత్తుల రాజు ,ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ అంటే తప్పా

### హిందు గాళ్ళు బొందు గాళ్ళు అన్నందుకే నీ బిడ్డను ఓడగొట్టారు

### రాజ్యాంగాన్ని మార్చడం అసాధ్యం

### బీజేపీ అభ్యర్థి రఘు నందన్ రావు

మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మళ్లీ పుట్టినా రాజ్యాంగాన్ని మార్చడం సాధ్యం కాదని స్వయంగా మోడీ చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలని మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఏర్పాటు చేసిన మీడియాతో రఘు నందన్ రావు మాట్లాడుతూ జై శ్రీరాం అంటే తప్పా జై కేసీఆర్ అనమంటవా అంటూ వ్యాంగస్త్రాలు విసిరారు.

హిందూ గాల్లు బొందు గాళ్ళు అంటే నే నీ బిడ్డను ఓడగొట్టారు. అది గుర్తుంచుకోమని తెలిపారు.జై కేసీఆర్ అంటే కడుపు నిండుతదా మేము అక్షంతలు పంచితే మీకేం నొప్పిజై శ్రీరామ్ అంటే కడుపు నిండుతద అంటున్న కేసీఆర్ ఐదు సార్లు నమాజు జదివితే కడుపు నిండుతదా యజ్ఞాలు యాగాలు చేసి ప్రసాదం తీసుకోమంటవు కదా అని కేసీఆర్ ను ప్రశ్నించారు.

రాజ్యాంగానికి సవరణ మాత్రమే చేస్తారని, ఇప్పటి వరకు 106 సార్లు సవరణలు కాంగ్రెస్ పాలనలోనే జరిగాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చుడు సాధ్యమేనా?.. అనేది సీఎం రేవంత్ రెడ్డి చదువు కుంటే తెలిసేదని అన్నారు. రాజ్యాంగం మార్చేం దుకు బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేసే కుట్ర చేస్తోందని, 400 సీట్లు వస్తే రాజ్యాం గాన్ని మారుస్తారని సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారని రఘునందన్ మండిపడ్డారు. కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ఒక ఆకు ఎక్కువే చదివాడని, లిక్కర్ కేసులో కవిత బెయిల్ కోసం బీజేపీ, బీఆర్ఎస్లు సీట్లు పంచుకున్నాయని కొత్త నాటకం మొదలు పెట్టాడని అన్నారు. అరెస్ట్ చేయకుంటే చేయలేదని, చేస్తే బెయిల్ కోసం లోపయికారీ ఒప్పందం అంటూ ఆరోప ణలు చేస్తున్నారని

ఫైర్ అయ్యారు. కేసీఆర్ లక్షల కోట్లు కొల్లగొ అని సవాల్ చేశారు. ఎన్నికల బరిలో నిలిచిన



ట్టాడని, రికవరీ చేసి పేదలకు పెంచుతామని రాహుల్తో చెప్పించి, ఎంతమం దికి పంచారో సీఎం చెప్పాలని రఘునందన్ డిమాండ్ చేశారు దేశంలో ఎమర్జెన్సీని తెచ్చి ప్రజలను, మీడియాని అణిచి వేసింది కాంగ్రెస్ అనే విషయాన్ని ప్రజలు ఇప్పటికీ మరచిపోలేదన్నారు. 370 ఆర్టికల్ను రద్దు చేస్తామని చెప్పి చేశామని, ఓబీసీలకు రిజర్వేషన్లు మోడీ ప్రభుత్వమే కల్పించిందని రఘునందన్ పేర్కొన్నారు. రాజ్యాంగ సవరణపై తాము చర్చకు సిద్ధమని, రేవంత్ రెడ్డి సిద్ధమా డాక్టర్ బి బీఆర్ అంబేద్కర్ ను ఓడించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లో అయ్యా కొడుకులు జైశ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా? అంటున్నారని, ఇదే మాట ముస్లిం, ఆదివారం ప్రార్థన మందిరాల వద్ద చెప్పగలరా? అని అన్నారు. జై శ్రీరామ్ అంటేనే కేసీఆర్, కేటీఆర్లను గ్రామాల్లో తిరగనిస్తామని పేర్కొన్నారు.సమావేశం లో మురళి యాదవ్, నాయిని ప్రసాద్,గడ్డం కాశినాథ్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తాం

– కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం చెరువు కృష్ణ



మోమిన్ పేట ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం సైనికుల పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం చెరువు కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటు పథకాలు అమలు చేస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం చూపుతో అనేక సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రాజు చేతులమీదుగా మోమిన్ పేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా దుర్గం చెరువు కృష్ణ, ఉపాధ్యక్షులుగా బందయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జయచంద్ర, జాయింట్ సెక్రటరీగా సుఖేందర్ లను బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన నియామక పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేస్తామని తెలిపారు వారికినియామక పత్రాలు అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రాజు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో సాధించిన తెలంగాణ రాష్ట్రం

– చెప్పని హామీలను నెరవేర్చిన ఘనత కేసీఆర్ ది
– వందల కిలోమీటర్ల నుంచి ప్రతి ఊరికి నీరు అందించిన ఘనత కెసిఆర్ ది
– నీటి కోసం బిందెలతో కొట్లాడే పల్లెటూర్లలో ఇంటి ముందే నల్ల నీరు
– కాంగ్రెస్ గెలిచి నాలుగు నెలలవుతున్న అభివృద్ధి ఎక్కడ..?
– పాతవి పనికొస్తాయి కొత్తవి ఉత్తవిఅవుతాయి చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య






నవాబుపేట్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారము ఉదయం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నవాబుపేట్ మండల పరిధిలోని మందన్ పల్లి, కుమ్మరిగూడ, గేట్ వనంపల్లి గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... 14 సంవత్సరాల నిరంతర పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనకై కృషి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కన్నా ముందున్న ప్రభుత్వాలు ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించిందో మీకందరికీ తెలుసు, కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఎన్నికలలో హామీ ఇవ్వలేనటువంటి సంక్షేమ పథకాలను ప్రజల ముందుంచిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అన్నారు. రైతుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం ఆలోచించి రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు మిషన్ భగీరథ నీరు ఇలాంటి పథకాలు ప్రజలకి అందిస్తే వారి అభివృద్ధి చెందుతారని కెసిఆర్ ఆలోచించి ప్రజలకు ఉపయోగపడే పథకాలను వారి అభివృద్ధి చెందే పథకాలను అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. కెసిఆర్ హామీలు ఇవ్వకుండానే ప్రజలకు ఏదైతే అవసరమో దెని ద్వారా అయితే అభివృద్ధి చెందుతారు దానిని గ్రహించి అవసరమైన సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నరు. పేదల యొక్క కష్టసుఖాలను తెలుసుకున్న కేసీఆర్ 100ల కిలోమీటర్ల నుంచి త్రాగునీరు అందించడం జరిగిందన్నారు. గతంలో త్రాగునీరు కోసం బోర్ల కాడ, బావుల కాడ ,నలల కాడ, బిందెలతో కొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. ఈ త్రాగునీరు విషయంలో గతంలో ఉన్న ప్రభుత్వాలు చేయలేనటువంటి పనిని కెసిఆర్ గమనించి మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి త్రాగు నీటిని అందించిన ఘనత మన కెసిఆర్ ది అన్నారు. ఇప్పటివరకు రబి పంటకు సంబంధించి ఇంకా రైతు బంధు అందలేదన్నారు. పునాస పంటకు సంబంధించి రైతుబంధు ఇస్తరా ఇవరో కూడా తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఆయాంలో సమయానుకూలంగా రైతుబంధును అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నుంచి ఇప్పటివరకు కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు ఎవరికీ ఇచ్చిందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు ఇంకా అలానే పెండింగ్లో ఉన్నాయి కానీ టిఆర్ఎస్ పార్టీ చెప్పలేని హామీలను కూడా ప్రజలకు ఉపయోగపడే వాటన్నిటిని రాష్ట్రం యొక్క ప్రజల యొక్క అభివృద్ధి ధ్యేయంగా భావించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ ది అని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు మహిళల కోసం, రైతుల కోసం, దళితుల కోసం, వ్యవసాయ కూలీల కోసం ఆలోచించ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి నాలుగు నెలలు అవుతున్న అభివృద్ధి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరు చెప్పి ప్రజలని మోసం చేసిందని ఇకనైనా ప్రజలు మేలుకొని మనకు అందుబాటులో ఉండే నాయకుని గెలిపించుకోవాలని కోరారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు చేయడం జరిగిందన్నారు ఇప్పుడు కూడా మనకు అందుబాటులో ఉండే నాయకున్ని ఎన్నుకోవాలని తెలిపారు. రంజిత్ రెడ్డిని మాజీ సీఎం కేసీఆర్ ఎక్కడినుండో తీసుకువచ్చి ఇక్కడ నిలబెట్టి గెలిపిస్తే ఆయన ఐదు సంవత్సరాలలో ఒక్క గ్రామానికి కూడా సందర్శించలేదు ఇప్పుడు కూడా గెలిపిస్తే ఇక మొత్తానికి రాడు అని ఒక్కసారి మీరందరూ ఆలోచించాలని తెలిపారు. కాసని జ్ఞానేశ్వర్ బడుగు బలహీన వర్గాల కోసం పోరాడె నాయకుడని తెలిపారు. మన అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్నప్పుడు అనేక కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి ఇప్పుడు పార్లమెంటుకి పంపిస్తే మన రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రయాసపడతారని తెలిపారు. కాబట్టి వచ్చే 13వ తేదీ పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కాసాని జ్ఞానేశ్వర్ ని ఆశీర్వదించి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ రాంబాబు, నవాబుపేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి ప్రశాంత్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, విజయ్, ఎంపీటీసీలు, జడ్పిటిసి, మాజీ సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి, మీకు అండగా మేము ఉంటాం

– చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి జి రంజిత్ రెడ్డి



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని మనవి.ఆదివారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుబాష్ చంద్ర బోస్ నగర్ నందు నాయకులు ఇమ్రాన్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గారు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని,మీకు అండగా మేము ఎల్లపుడు ఉంటామని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా డివిజన్ నాయకులు, అధ్యక్షులు, యువకులు, మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం



కొడంగల్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి న్యూస్ కోడంగల్ మండలం లోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముమ్మర గా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలుపుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితుల్లోగా ఉన్నారని పార్లమెంటు ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆగస్టు 15న 2 లక్షల రూపాయలు రైతు రుణమాఫీ చేస్తున్నామని ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో మూడు గ్యారంటీలు అమలు చేశామని మిగతావి కూడా పార్లమెంటు ఎన్నికల తర్వాత అమలు పరుస్తామని ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉమ్మడి పాలమూరు అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చల్లా వంశీచంద్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలుపొంది మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోడంగల్ మండల కు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం నిర్వహించిన భాజపా నాయకులు



కొడంగల్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి న్యూస్ :: కోడంగల్ మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షుడు గంటి సర్వేశ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి డీకే అరుణమ్మకు ఓటు వేసి గెలిపించాలని కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ హ్యాట్రిక్ కొట్టి ప్రధానమంత్రి అయ్యేటట్లు మీ వంతు ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సూరారం రాకేష్ బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు రామకృష్ణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీశైలం బూతు అధ్యక్ష కార్యదర్శులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న కర్ణాటక హల్కటి మునీంద్ర శివ చార్యులు



బషీరాబాద్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన దాసరి కృష్ణ (కానిస్టేబుల్) మొయినాబాద్ నందు నూతనంగా నిర్మించినటువంటి గృహప్రవేశానికి ఆదివారం రోజు కర్ణాటక అల్కటి మునీంద్ర శివచార్యులు పాల్గొనడం జరిగింది, శివ చార్యుల వారికి కృష్ణ కుటుంబ సభ్యులు ఘనంగా శాలువా పూలమాలలతోసన్మానించారు, కుటుంబ సభ్యులకు మునీంద్ర శివచార్యులవారు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జీవన్గి గ్రామ పెద్దలు మాణిక్ రెడ్డి, మునీందర్ రెడ్డి, నారాయణరెడ్డి,జగదీష్, నర్సింలు (కానిస్టేబుల్), యాదవ రెడ్డి,జగదీశ్వర్ స్వామి,వెంకట్ రెడ్డి, సంగారెడ్డి, చంద్రశేఖర్, నాగప్ప, వెంకటప్ప, నాగరాజ్, పైజిల్లా, బసప్ప,భీమప్ప, అనంతప్ప, నర్సింలు, నాగప్ప, శ్రీనివాస్ రెడ్డి, పాండుషావుకారి, నర్సిరెడ్డి, కురుపతి, నర్సింలు, రవి, ఆశప్ప, అనంతరెడ్డి, రాజు, కాజామీయా, మోసిన్, హజ్మదిన్, ఇమ్రాన్, మక్బుల్, మైబు, మల్లప్ప, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో దేశం శక్తివంతంగా ఎదుగుతుంది

– బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి
– బీజేవైఎం ఆధ్వర్యంలో నమో యువ చౌపల్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా యువ మోర్చ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేట్ నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నమో యువ చౌపల్ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో జిమ్ సెంటర్లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి యువతను ఉద్దేశిస్తూ మాట్లాడారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గత పది సంవత్సరాలుగా నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం శక్తివంతంగా ఎదుగుతుందని,ముఖ్యంగా యువత కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు ముద్ర యోజన, స్టార్టప్, డిజిటల్ ఇండియా, యువత ఉన్నతమైన చదువు కోసం ప్రత్యేక పథకాలను చేపట్టిందని పేర్కొన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక ఉగ్రవాదం అణిచి వేయబడిందని, అగ్నివీర్ వంటి ప్రత్యేకమైన శిక్షణ ద్వారా దేశంలోని యువకులను దేశ రక్షణలో భాగస్వామ్యం చేశారని తెలిపారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో యువత తమ ఓటును తప్పకుండా వినియోగించు కోవాలని కేంద్రంలో సుస్థిరమైన బిజెపి ప్రభుత్వం కోసం మళ్ళీ మద్దతు పలకాలని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ హిందువుల ప్రతినిధి కాదా? కొండా విశ్వేశ్వర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఏప్రిల్28(ప్రజాజ్యోతి): రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి.బీజేపీ శ్రేణులతో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీని టార్గెట్ చేసి మాట్లాడాడు.యూపీలో బీజేపీ నేత, కేంద్రమంత్రి స్మృతీ ఇరానీకి బయటపడే రాహల్ గాంధీ వాయనాడ్ కు పారిపోయారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు.ముస్లిం, మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్నాయన్న కారణంగానే రాహుల్ గాంధీ అక్కడి నుంచి పోటీ చేస్తున్నారని ఆయన విమర్శించారు.చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కూడా తన వెంట నాలుగు లక్షల ముస్లిం ఓట్లు ఉన్నాయని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూసింది తప్ప వారి అభ్యున్నతికి ఎలాంటి కృషి చేయలేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు.భారతీయ జనతా పార్టీ పాలనలో నరేంద్రమోదీ సర్కారు మాత్రమే ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి పాటుపడిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోనూ బీజేపీదే హవా. తెలంగాణ రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ ఈ సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటుతుందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. 12 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యతను సాధించబోతున్నారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరి హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిందని.. కానీ సార్వత్రిక ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పప్పులు ఉడకవని ఆయన స్పష్టం చేశారు.ఇక రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్, బుద్వేల్, రాజేంద్రనగర్, శివరాంపల్లి, రాఘవేంద్రనగర్, ఆరాంఘర్,మైలార్ దేవ్ పల్లి ప్రాంతాల్లో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ మల్లారెడ్డి పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభాకర్ రెడ్డి కూతురు వివాహానికి హాజరైన చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జ్ పామిన భీమ్ భారత్ మండల నాయకులు



నవాబుపేట్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) నవాబుపేట్ మండల పరిధిలోని ఫుల్ మామిడి గ్రామా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి కుమార్తె వివాహానికి ఆదివారం రోజున చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి పామేనా భీమ్ భారత్ హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, నవాబుపేట్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, పెంటా రెడ్డి, ఎస్ ప్రభాకర్ రెడ్డి, ఎస్ బాల్ రెడ్డి, పి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన తమ్మలి అనసూయ ఆదివారం నాడు మరణించారు.ఈ విషయం తెలుసుకొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తాను అందుబాటులో లేని కారణంగా ట్రస్ట్ సభ్యుల ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హరీశ్వర్, మహేష్, శ్రీనివాస్, నవీన్, నందు, సికిందర్, సుభాష్ చంద్రబోస్, సంజు, శ్రీశైలం, వినయ్, గణేష్, శ్రీను, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



కొడంగల్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి న్యూస్ ఆదివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలో ని మూడో వార్డులో మూడో వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ తమ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందని కౌన్సిలర్ శంకర్ నాయక్ తెలుపుతూ, లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలవర్చిన అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా తమ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న చేయబోతున్న గ్యారెంటీ ల గురించి విడమర్చి తెలుపుతూ తమ పార్టీ అభ్యర్థి వంశీచంద్ర రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని తమ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తున్నాడని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శీను నాయక్ , సుబ్బయ్య నాయక్ , సంప్లా నాయక్ , లింగ్య నాయక్ , వర్యా నాయక్ , వాళ్య నాయక్ , రవీందర్ నాయక్ , మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా జనార్ధన్ రెడ్డి



పరిగి, ఏప్రిల్ 28: (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోల్కంపల్లి గ్రామానికి చెందిన జనార్ధన్ రెడ్డి ని నియమించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి ఆదివారం జనార్ధన్ రెడ్డి కి నియామక పత్రం అందజేసారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నా పై నమ్మకంతో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి కి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి కి భారతీయ జనతా పార్టీ పరిగి అసెంబ్లీ సీనియర్ నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ..పార్టీ సిద్ధాంతాలకు లోబడి నీతి నిజాయితీతో పని చేస్తానని అన్నారు.

## స్వదేశీ బీజేపీకి విదేశీ
# కాంగ్రెస్‌కు మధ్య జరుగుతున్న పోరాటమిది

- రిజర్వేషన్ల రద్దు కాంగ్రెస్ విష ప్రచారమే
- 6 గ్యారంటీల అమలుపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ డ్రామాలు
- ఎస్సీ, ఎస్టీల్లో భయాందోళనలు సృష్టించి లబ్ధి పొందాలనుకుంటోంది
- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు తూట్లు పొడిచిన పార్టీ కాంగ్రెస్సే
- అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్సే
- మతపరమైన రిజర్వేషన్లను మాత్రమే రద్దు చేసి తీరుతాం
- వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణ పేదలందరికీ పంచుతాం
- ఎస్సీ, ఎస్టీలకు పారిశ్రామిక వేత్తలను చేయడమే మోదీ సర్కార్ లక్ష్యం
- కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన బండి సంజయ్
- హుజూరాబాద్‌లో 'ఇంటింటికీ బీజేపీ' పేరుతో సంజయ్ ఎన్నికల ప్రచారం



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : స్వదేశీ భారతీయ జనతా పార్టీకి, విదేశీయుడు స్థాపించిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఎన్నికల పోరు జరుగుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు. బీజేపీని నేరుగా ఎదుర్కొనే దమ్ము లేని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల్లో భయాందోళనలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందడానికి బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుంటూ విష ప్రచారం చేస్తోందన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉండటంతో.... వారి దృష్టిని మళ్లించేందుకు ఆడుతున్న రాజకీయ డ్రామా అని విమర్శంచారు. రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే పార్టీ బీజేపీ అని, ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్లను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మతపరమైన రిజర్వేషన్లకు రాజ్యాంగం వ్యతిరేకమైనప్పటికీ.. సుప్రీంకోర్టు తీర్పులను సైతం ధిక్కరించి ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యంగం ప్రకారం ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి... వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు అగ్రవర్ణాల్లోని పేదలకు పంచి తీరుతామని ప్రకటించారు. రాజ్యాంగాన్ని మారుస్తామని కేసీఆర్ ప్రకటిస్తే కనీసం నోరు మెదపని కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించారన్నారు. అంబేద్కర్ ను ఓడించడంతోపాటు అంబేద్కర్ చనిపోతే ఆయన పార్ధివ దేహాన్ని ఢిల్లీలో ఉంచకుండా ముంబయికి పంపించిన నీచమైన పార్టీ కాంగ్రెస్సేనని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఉదయం హుజూరాబాద్ విచ్చేసిన బండి సంజయ్ 'ఇంటింటికీ బీజేపీ' పేరుతో ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్ధిస్తూ కరపత్రాలను అందజేశారు. మోదీ ప్రభుత్వ విజయాలను వివరిస్తూ,. మళ్లీ మోదీయే అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు....ఏమన్నారంటే. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 'ఇంటింటికీ బీజేపీ' పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా హుజూరాబాద్ లో నేను ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్ధించాను. మోదీ ప్రభుత్వ విజయాలను, ఎంపీగా చేసిన అభివృద్ధి, ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నాం.కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏనాడూ ప్రజల కోసం పనిచేయలేదు. ప్రజలు కష్టాల్లో ఉంటే భరోసా ఇవ్వలే. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ఏనాడూ జనం గురించి పట్టించుకోలేదు. లేఖలు రాసుడు, హైదరాబాద్ లో ఉండటం తప్ప సాధించిందేమీ లేదు. కరీంనగర్..వరంగల్, ఎల్కతుర్తి..సిద్దిపేట రోడ్డు విస్తరణ నిధులు ఎవరి హయాంలో వచ్చాయి? ఎవరి హయాంలో మోదీ వచ్చి పనులను ప్రారంభించారు. ఎవరి హయాంలో పనులు శరవేగంగా జరుగుతున్నాయో ప్రజలకు తెలియదా? అసలు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెల్వదు.. నేను పక్కా లోకల్. బీఆర్ఎస్ అభ్యర్థి పక్కా నాన్ లోకల్. కరీంనగర్ కు కేంద్రం ఇచ్చిన నిధులను కేసీఆర్ దారి మళ్లిస్తే నోరు విప్పలే. కరీంనగర్ ప్రజలు బాధల్లో ఉంటే ఏనాడూ పట్టించుకోలే. కేసీఆర్ కు దోచి పెట్టడం, తన కుటుంబానికి దాచి పెట్టడం తప్ప సాధించిందేమీ లేదు.. అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోతే ఎన్నడైనా కేసీఆర్ ను కలిసి సాయం చేయించారా? ఇప్పుడు కూడా రైతులు పంట నష్టపోయి కొందరు, వడ్లు కొనుగోలు కేంద్రాల్లో మరికొందరు ఇబ్బందులు పడుతుంటే ఎందుకు లేఖలు రాయలేదు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ప్రజలకు తెలియదు. మీడియాకు అయినా తెలుసా? కాంగ్రెస్ నేతలకు కూడా తెల్వదు. రాహుల్ గాంధీని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని చేయాలనుకుంటే... ఆయన మాత్రం సీఎం చేయాలనుకుంటున్నడు.. అసలు ఆయన లోకలా? నాన్ లోకలా? కూడా తెల్వదు. ఆ పార్టీ కార్యకర్తలే పూర్తి అయోమయంలో ఉన్నరు. ఈ విషయం తెలిసే కాంగ్రెస్ నేతలు నన్ను తిట్టి, రాముడి అక్షింతలను వివాదం చేసి రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్నరు.నేను ప్రజల కోసం కొట్లాడిన. వందల కేసులు పెట్టినా భయపడలే. జైలుకు పోయిన. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులెన్నడైనా పోరాటాలు చేశారా? ప్రజల పక్షాన కొట్లాడి దెబ్బలు తిన్నరా? జైలుకు పోయారా? కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేదు? మహిళలకు నెలనెలా రూ.2500 లు ఇచ్చారా? రైతులకు రూ.500 బోనస్ ఇచ్చారా? ఎకరాకు రూ.15 వేలు రైతు భరోసా ఇచ్చారా? ఇల్లు లేనోళ్లకు ఇంటిజాగా, రూ. 5లక్షలిచ్చారా? విద్యార్థులకు రూ. 5లక్షల భరోసా కార్డు ఇచ్చారా? వృద్దులు, వితంతవులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నారా?... మరి ఏం చూసి కాంగ్రెస్ కు ఓటేయాలి. అందుకే కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు సైతం జెండాలు, ఎజెండాలను పక్కనపెట్టి ఈసారి మోదీ ప్రభుత్వం రావాలి. బండి సంజయ్ గెలవాలని భావిస్తున్నరు. ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ పార్టీ బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను రద్దు చేస్తుందని విష ప్రచారం చేస్తోంది. పచ్చి అబద్దాలాడుతోంది. ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం పూర్తిగా పేదలను మోసం చేయడమే. అంబేద్కర్ ను అవమానించిందే కాంగ్రెస్. ఆ పార్టీ విదేశీ పార్టీ. బ్రిటోషోడు స్థాపించిన పార్టీ. బీజేపీ స్వదేశీ పార్టీ. గాంధీ ఆలోచనలను, అంబేద్కర్ ఆశయాలను, దీన్ దయాళ్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ సిద్దాంతాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ. ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్. అంబేద్కర్ ను కుట్రలు చేసి ఓడించి పరాభవించిన పార్టీ కాంగ్రెస్. చివరకు అంబేద్కర్ చనిపోతే ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీలో కాకుండా ముంబయికి పంపించింది కాంగ్రెస్. మతపరమైన రిజర్వేషన్లకు రాజ్యాంగం వ్యతిరేకమైనప్పటికీ, ముస్లిం రిజర్వేషన్లను తెచ్చి రాజ్యాంగాన్ని అవమానించిన పార్టీ కాంగ్రెస్. గతంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు కేటాయించిన ఖాళీల్లో అర్హులు లేకుండా కాంగ్రెస్ హయాంలో జనరల్ కేటగిరి అభ్యర్థులతో నింపి రిజర్వేషన్లను తూట్లు పొడిచిన పార్టీ కాంగ్రెస్. కానీ ఎస్సీ, ఎస్టీ లకు కేటాయించిన రిజర్వేషన్లు వాళ్లకే చెందాలని పకడ్బందీగా చట్టం తెచ్చిన పార్టీ బీజేపీ. దళితులను ఏటా 1.25 లక్షల మంది పారిశ్రామికవేత్తలుగా మారుస్తూ ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే వారిగా తీర్చిదిద్దుతున్న ఏకైక పార్టీ బీజేపీ. విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ ల కోసం ఒక్క ఏడాదిలోనే రూ.59 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం మోదీదే. రామ్ నాథ్ కోవింద్, ద్రౌపది ముర్మును రాష్ట్రపతి చేసిన పార్టీ బీజేపీ. రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేస్తోంది బీజేపీ.. రాజ్యంగానికి తూట్లు పొడిచింది కాంగ్రెస్. కాంగ్రెస్ పార్టీ జిన్నా ఆలోచనలను అమలు చేస్తోంది. సుప్రీంకోర్టు వద్దన్నా మతపరమైన రిజర్వేషన్లు తెచ్చి పేదల పొట్టకొట్టింది కాంగ్రెస్. రాజ్యాంగాన్ని మార్చేస్తామని కేసీఆర్ ప్రకటిస్తే నోరు మెదపని పార్టీ కాంగ్రెస్. ఆనాడు కేసీఆర్ పై తిరుగుబాటు చేసి పోరాడింది బీజేపీ. పోడు భూములపై పోరాడింది బీజేపీ. దళిత సమస్యలపై పోరాడింది బీజేపీ. అమిత్ షా ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి పేదలకు అందజేస్తామని ప్రకటిస్తే... కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ముస్లిం అనే పదాన్ని తొలగించి రిజర్వేషన్లనే రద్దు చేస్తామన్నట్లుగా అమిత్ షా పేరుతో దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటు.. మోదీ అధికారంలోకి వచ్చి 10 ఏళ్లయింది. మేం రిజర్వేషన్లు ఎక్కడ ఎత్తివేశామో చెప్పాలి? అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను పక్కా రద్దు చేసి తీరుతాం. వాటిని పేదలకు పంచుతాం. దయచేసి ముఖ్యమంత్రిసహా కాంగ్రెస్ నేతలను కోరుతున్నా.. ఎస్సీ, ఎస్టీల మనోభావాలను దెబ్బతీసేలా, భయానక వాతావరణం సృష్టించేలా రాజకీయాలు చేయొద్దని కోరుతున్నా. 6 గ్యారంటీల అమలుపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేసిన కుట్ర ఇది... ఆర్ఎస్ఎస్ సర్ సంచాలక్ మోహన్ భగవత్ చేసిన ప్రసంగం వీడియోను చూపిస్తే... రిజర్వేషన్లు సమస్య కానేకాదు.. రాజకీయ పార్టీలకే సమస్ వస్తోందని మోహన్ భగవత్ అన్నారు.. అదే జరుగుతోంది.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి




వేములవాడ, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామ శివారులో వ్యవసాయ బావిలో పూడిక తీసే క్రెన్ ని నడిపే ఫాజుల్ నగర్ కి చెందిన దండుగుల మల్లవ్వ (70) ఆదివారం క్రెన్ తో సహా బావిలో పడి మృతి చెందింది. ఇట్టి సంఘటనపై వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతీ వివరాలు వెల్లడిస్తూ ప్రతీ రోజు లాగే క్రెన్ ని నడిపే మల్లవ్వ వట్టెంల శివారులో వ్యవసాయ బావి వద్ద తన కుమారుడు కొమురయ్య, కోడలు గంగమణి, మేడుదుల దేవయ్యతో కలిసి పూడిక తీత పని చేస్తుండగా, క్రెన్ ఒక్కసారిగా ప్రమాద వశాత్తు బావిలో పడి పోగా క్రెన్ నడిపే మల్లవ్వ కు బలమైన గాయాలై అక్కడిక్కడే మరణించిందని తెలిపారు. మృతురాలు కొడుకు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారుతీ తెలిపారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం



జగిత్యాల రూరల్, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి): జగిత్యాల టీఆర్ నగర్ 47వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టి జీవన్ రెడ్డికి మద్దతుగా ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జెల్ల రవిందర్, మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్, షేక్ సిరాజ్, పోలోజి శ్రీనివాస్, కొండ వేణుగోపాల్, షేక్ దస్తగిరి, ముద్దిన యాదగిరి, జెల్ల సదానందము, సింగం గంగరాజం పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



కోరుట్ల టౌన్, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి): పట్టణంలోని ఝాన్సి రోడ్ ఏరియాలో 147వ బూత్ స్థాయి కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం కాలనీలో ఇంటింటా తిరుగుతూ బీజేపీకి ఓటు వేసి ఎంపీగా ధర్మపురి అరవిందును గెలిపించాలని మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయాలని ఓట్లను అభ్యర్థిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు రాగంశెట్టి సాయి కృష్ణ, తిరుపతి, ప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

## నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో
# ఘనంగా ప్రపంచ నృత్య దినోత్సవం

– నృత్య అధ్యాపకులకు ఘన సత్కారం



వేములవాడ, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి): వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ, జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య ప్రధాన కార్యాలయంలో ఆదివారం ప్రపంచ నృత్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాటికొండ లత, బొడ్డు నారాయణ, గుమ్మడి రాజేశం హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 20 మంది డాన్స్ మాస్టర్లను ఆహ్వానించి, వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ సాంస్కతిక కళలు కనుమరుగు కాకుండా చూసే బాధ్యత నృత్య అధ్యాపకులపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోగడ్డం దేవయ్య, బొంగోని ఆంజనేయులు, ప్రముక డ్యాన్సర్, కొరియోగ్రాఫర్ మారం ప్రవీణ్ పప్పీ, గంగ శ్రీకాంత్ తాళ్లపల్లి నాగరాజు, కత్తెరపాక శ్రీనివాస్ బండి హరీష్ సంటి రాజేందర్, మానువాడ లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని
## భారీ మెజార్టీతో గెలిపిస్తామని డిజిల్ ఆటో సంఘ సభ్యుల తీర్మానం


– తీర్మాన పత్రాన్ని కాంగ్రెస్ నాయకుడు షాకీర్‌కు అందించిన ఆటో సంఘ సభ్యులు



మెట్‌పల్లి ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ) : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని కోరుకుంటూ ఆదివారం పాత బస్టాండ్ డీజిల్ ఆటో సంఘ యూనియన్ 100 మంది సభ్యులు తీర్మానం చేస్తూ తీర్మాన కాపీని కాంగ్రెస్ నాయకుడు ఆటో సంఘ గౌరవ అధ్యక్షుడు షాకీర్ కు వారు తీర్మాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో సంఘం తరఫున సంఘ సభ్యులతో పాటు కుటుంబ సభ్యులం కూడా జీవన్ రెడ్డి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసి గెలిపిస్తామని షాకీర్ కు వారు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆటో సంఘం గౌరవ అధ్యక్షుడు షాకీర్ మాట్లాడుతూ టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే ఆటో సంఘం సభ్యుల కష్టాలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. భారీ మెజార్టీతో గెలిపించాలని ఆటో సంఘం సభ్యులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీజిల్ ఆటో సంఘం అధ్యక్షుడు నవాబ్ తో పాటు ఆటో సంఘ అడ్వైజర్ జనార్ధన్, సుధాకర్, రమేష్, నితిన్, అరుణ్ లతో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆస్తీపాస్తులు లేని బండికి అంత డబ్బు ఎక్కడిది?

– కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు



ప్రజా జ్యోతి కరీంనగర్ బ్యూరో : అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసినప్పుడు భార్య మంగళ సూత్రాన్ని అమ్మి నామినేషన్ రుసుం చెల్లించాలని చెప్పుకున్న బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు వందల కోట్ల డబ్బు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపెల్లి గ్రామంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ 2014లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసేందుకు భార్య మెడలోని మంగళసూత్రం విక్రయించి నామినేషన్ రుసుం చెల్లించినట్టుగా బండి అప్పట్లో చెప్పుకున్నారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు మూడు పర్యాయాలు అసెంబ్లీకి, రెండు పర్యాయాలు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన బండి సంజయ్ కు అంత డబ్బు ఎక్కడిదన్నారు. ఎంపీగా గెలిచిన తర్వాత వందల కోట్లు సంపాదించారనే ప్రచారం సర్వత్రా జరుగుతోందన్నారు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేని బండి సంజయ్ అవినీతితోనే ఆ డబ్బు సంపాదించారని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని అదాని,అంబానీ కంపనీలకు దోచి పెట్టారని ఆయన విమర్శించారు. ఎంపీగా బండి సంజయ్ పూర్తిగా విఫలమయ్యారని కరీంనగర్ రైల్వే స్టేషన్ స్థాయి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు పంచిపెడతామని చెప్పారు. నీతులు వల్లించే వారి నిజస్వరూపాలు తెలుసుకున్న ప్రజలు ఈసారి ఎన్నికల్లో బండికి మన పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం గ్రామాలకు వెళ్లిన ప్రజల నుంచి లభిస్తున్న మద్దతు, స్పందన చూస్తే 50 వేల ఓట్ల మెజార్టీతో తాను గెలుపొందడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## యువ కార్మికులు సింగరేణి అభివృద్ధికి తోడ్పటునందించాలి

– కార్మిక చట్టాలు, సంక్షేమం పై అవగాహన పెంపొందించుకోవాలి
– ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్




గోదావరిఖని, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) సింగరేణిలో కొత్తగా ఉద్యోగాలు పొందిన యువ కార్మికులు సంస్థ అభివృద్ధి కోసం కృషి చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ఆదివారం గోదావరిఖని ఇల్లందు క్లబ్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ కార్మిక చట్టాలు, సంక్షేమం, సంస్థ మనుగడ కోసం ఆద్వర్యంలో కార్యకర్తలు తర్ఫీదు పొందేందుకు ట్రెడ్ యూనియన్ శిక్షణా తరగతులను సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తర్వాత సంస్థ లో పాత తరం కార్మికులు పదవీ విరమణ పొందిన తరువాత నూతనంగా యువ కార్మికులు అపాయింట్మెంట్ అవడంతో కార్మిక సంఘం అంటే ఏమిటి, కార్మిక చట్టాలు, కార్మిక సంక్షేమ పథకాల అమలు, సంస్థ మనుగడ కోసం వారికి తర్ఫీదు నివ్వాలని, అవగాహన కోసం శిక్షణా తరగతుల్లో నిపుణులతో బోధిస్తున్నట్లు తెలిపారు. కార్మిక హక్కుల సాధన కోసం, సాధించుకున్న హక్కుల ను అమలు చేసే విధానం లో యాజమాన్యం తో ఎలా వ్యవహరించాలి వంటి తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. సమాజ పరిణామ క్రమం– మార్క్సిస్టు మూల సూత్రాలు అనే అంశంపై ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, మేడే విశిష్టత –కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లు నాయకత్వ లక్షణాలు, కార్మిక చట్టాలు, కోడ్ లు –నష్టాలు అనే అంశాన్ని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహా రావు, సింగరేణి లో హక్కుల సాధన, పోరాటాలు, యూనియన్ పై యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, రిటైర్డ్ కార్మికులకు బెనిఫిట్స్, మైన్స్ రూల్స్, స్టాండింగ్ ఆర్డర్స్ అనే అంశంపై సింగరేణి రిటైర్డ్ డిజిఎం డి.శ్యాంసుందర్ రెడ్డి, ఆరోగ్య సమస్యలు నివారణ పై డాక్టర్ సుమన్ బోధించారు. శిక్షణా తరగతుల్లో బోధించిన అంశాలను కార్యకర్తలు తర్ఫీదు పొంది సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం కృషి చేయాలని రాజ్ కుమార్ కోరారు. ఈ శిక్షణా తరగతులకు యాస శ్రీనివాస్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా, సందేశాన్ని ఇచ్చిన వారిలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, బోగ సతీష్ బాబు తో పాటు ఆయా గనులు, డిపార్ట్మెంట్లు, ఓసిపి 5 లకు చెందిన పిట్ కార్యదర్శులు, ఆఫీసు బేరర్లు పాల్గొన్నారు.

## ప్రచార రథాలను ప్రారంభించిన తెల్లం వెంకట్రావు - పొదెం వీరయ్య

భద్రాచలం, 28 ఏప్రిల్, ప్రజా జ్యోతి:
భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని అభ్యర్థిస్తూ ప్రచార రథాలను ప్రారంభించిన టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు,భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎస్సీ సెల్ భద్రాద్రి జిల్లా చైర్మన్ చింతిరాల



రవికుమార్. పొదెం వీరయ్య గారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గుర్తు హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్రంలోనే కాకుండా కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని మనందరి ప్రియతమ నాయకుడు యువనేత రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేసే లక్ష్యం కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముందుకొచ్చి పార్టీ గెలుపుకై తమ వంతు బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వర్లు,టి వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సుధీర్ కుమార్, బసవరాజు,శ్రీను, వరుణ్,అరుణ్, సాంబశివరావు,డిపో రమేష్,శ్రీకాంత్,ఆనిత్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు సరిత,జయ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బస్సుయాత్రను జయప్రదం చేయండి: పగడాల సతీష్‌రెడ్డి

పినపాక , ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి :
జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఏప్రిల్ 30వ తేదిన మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కేసీఆర్ బస్సుయాత్రను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి కోరారు. ఆదివారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లోని బిఆర్ఎస్ పార్టీ



కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదిన జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సాయంత్రం 6 గంటలకు బస్సుయాత్ర జరుగుతుందని దానిని పినపాక మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువకులు, మహిళలు, కార్మికులతో పాటు అన్ని రంగాల ప్రజలు పాల్గొని బస్సుయాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలేటి భవానీ శంకర్, పొనుగోటి భద్రయ్య, సొసైటీ చైర్మన్ రవివర్మ, సీనియర్ నాయకులు రాయల బాబు, చింతపాటి సత్యం, బత్తుల వెంకటరెడ్డి, షేక్ జాంగీర్, పొనుగోటి కామేష్, కొండేరు రాము, ముక్కు నాసర్ రెడ్డి, గాండ్ల అశోక్, కంది సుధాకర్ రెడ్డి, కంది వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయం మేరకే పని చేస్తాం

మండేపూడి శ్రీనివాసరావు

కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి
మే నెల 13వ తారీఖున జరగబోవు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు



సమావేశం ఆదివారం సింగరేణి గ్రామంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మండలాధ్యక్షుడు మండేపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ పార్లమెంటు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రత్యక్షంగా బరిలో లేకపోవడంతో రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు పనిచేస్తామన్నారు. దీనికి సంబంధించి మండలంలోని గ్రామ శాఖల బాధ్యులు, ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర పార్టీ ఎవరికి మద్దతు ఇవ్వాలని అంశంపై చర్చిస్తుందని దానికి అనుగుణంగా మండల స్థాయిలో పనిచేసే తెలుగుదేశం బలాన్ని చాటి చెబుతామన్నారు. రాష్ట్ర పార్టీ నిర్ణయం తీసుకొని పక్షంలో మరొకసారి మండల బాధ్యులతో సమావేశం నిర్వహించి అందరి నిర్ణయం మేరకు ఎన్నికలలో పాల్గొంటామన్నారు. తెలుగుదేశం ఓటింగ్, కార్యకర్తలు అలాగే చెక్కుచెదరకుండా ఉన్నారని ఈ విషయం మరొకసారి పార్లమెంట్ ఎన్నికల్లో చాటి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచి రమేష్, దుగ్గినపూడి కొండలరావు, చిన్ని శ్రీనివాసరావు, బొగ్గారపు ముఖర్జీ, రావూరి నాగేశ్వరరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, గంగరబోయిన శ్రీనివాసరావు, కాసాని లక్ష్మీనారాయణ, బందేలి, పాటి వెంకటేశ్వర్లు, సక్రు, రామకృష్ణ, ముప్పారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంత ఆదాయంపై ప్రత్యేక దృష్టి

విధుల్లో చేరిన మోహనకృష్ణ. మేనేజర్ నల్లమోతు శేషయ్య.

కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న ఆదివారం జరుగు వారాంతపు సంత ఆదాయం అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు మేనేజర్ నల్లమోతు శేషయ్య తెలిపారు. ఆదివారం సంతలో ఇతర సిబ్బందితో కలిసి విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవదాయ శాఖ నిర్వహణ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న పగడాల మోహన్ కృష్ణ తిరిగి విధులలో చేరారని పేర్కొన్నారు. సంత ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ప్రధానంగా ఆలయ ఆవరణను పరిరక్షించడంలో భాగంగా కాంపౌండును పటిష్టంగా ఉంచేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళామన్నారు. సంతకు పూర్వ వైభవం వచ్చే విధంగా సిబ్బంది అందరి సమన్వయంతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.

# "తగ్గేదేలే".. అంటున్న ఇసుక మాఫియా

ఆగని ఇసుక మాఫియా వ్యాపారం...!

-సీసీ రోడ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా

-మద్యం మత్తులో ట్రాక్టర్ డ్రైవర్లు

-అధికారులకు నెలవారీ మామూళ్లు ఇస్తున్నామంటున్న మాఫియా...?

-ఉన్నతాధికారులు జర దృష్టి సారించరూ..!

టేకులపల్లి, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:
మండలంలో ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేదనే చెప్పొచ్చు. మొన్నటి వరకు ఇసుక కట్టడిని అడ్డుకట్ట వేసిన అధికారులకు ప్రస్తుతం కొనసాగుతున్న ఇసుక దందా కనిపించడం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలను భేఖాతర్ చేస్తూ తగ్గేదేలే అన్న చందంగా ఇసుక మాఫియా దందా మూడు లారీలు, ఆరు ట్రాక్టర్లుగా విరాజిల్లుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని చెప్పొచ్చు. ఇసుక మాఫియా నిర్వాహకులు సంబంధిత అధికారులకు మామూలు ఇస్తున్నామని ప్రచారం చేస్తున్నప్పటికీ ఇసుక దందా పట్ల చూస్తున్న తీరును చూస్తే నిజమనే దానికి బలం చేకూరుతుందనేది వాస్తవం. సహజంగా వాగులలో నుంచి ఇసుకను మాఫియా ఏ శాఖకు సంబంధం లేకుండా ఎవరి అనుమతి లేకుండా యథేచ్చగా ట్రాక్టర్లలో రవాణా చేస్తూ అందిన కాడికి దండుకుంటూన్నారనే విమర్శలు ఉన్నాయి. పట్టపగలే టేకులపల్లి పోలీస్ స్టేషన్ ముందు నుండి ఇసుక ట్రాక్టర్లు సంచరిస్తున్నా కానీ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి. ఇసుక మాఫియా ప్రచారం చేస్తున్న మామూళ్ళ వ్యవహారం నిజమనేది నమ్మక తప్పదం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో ఇసుక ట్రాక్టర్ రోడ్డు ఎక్కాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొనేది.. కానీ ప్రస్తుతం దర్జాగా ఇష్టానుసారంగా సంచరించడంపై పళ్ళు అనుమానాలకు ఆజ్యం పోస్తుంది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇసుకకు సంబంధించిన అనుమతి తీసుకున్నాక మాత్రమే రవాణా చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి అవన్నీ మాకెందుకు అన్న తీరుతో సమయపాలన లేకుండా ఇసుకను యదేచ్ఛగా రవాణా చేస్తున్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను విస్మరించి స్థానిక అధికారులను మచ్చిక చేసుకుని ఇసుక దందాను కొనసాగిస్తున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇసుక దందాకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేనియెడల భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడే పరిస్థితి లేకపోలేదు.

## ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు శిక్షణ

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:
ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నియోజకవర్గ మరియు మండల స్థాయి ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి మరియు పోలీస్






సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ అన్ని చెక్పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలన చేయాలని ఆమె తెలిపారు.
ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నిరంతరంగా పరిశీలించాలని ఆమె తెలిపారు. ఎం సి సి లో ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి లో మోడల్ కండక్ట్ కోడ్ ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలను నివేదికల అందించాలని ఆమె తెలిపారు. ఎటువంటి సంఘటననైనా సీసీ కెమెరాలు ద్వారా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు, మద్యం తదితర వస్తువులు పట్టుబడిన సందర్భంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని ఆమె తెలిపారు. రాజకీయ పార్టీలు మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రిపై వీడియో సర్వే లైన్స్ టీం రికార్డు చేయాలని ఆమె తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉందని, 50 వేలకు పైబడి నగదుకు ఆధారాలు చూపించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్,ఎన్నకల లైజన్ అధికారి సంజీవరావు ,మరియు ఎస్ ఎస్ టి టీములు, ఎఫ్ ఎస్ టి టీములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయుడు గుడి నిర్మాణానికి స్థలం కేటాయిస్తా: ఎమ్మెల్యే

ఇల్లందు, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:
పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి, మార్కండేయుడి ఆలయ నిర్మాణం కొరకు స్థలం కేటాయిస్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో



ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలో సుమారు 1500 గడప ఉన్న పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవమైన మార్కండేయుడి ఆలయ నిర్మాణం కొరకు 400 గజాల స్థలం కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలి కులస్తులందరూ కలిసిమెలిసి ఉండాలని, పద్మశాలి కులంలో ఉన్న పేదవారిని ఆదుకోవాలని సూచించారు. అనంతరం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గత ఎన్నికలలో కోరం కనకయ్యకు పద్మశాలి కుల సంఘం తరపున పూర్తిగా మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించిన పద్మశాలి కులస్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో పద్మశాలీల ఆశీస్సులు ఎల్లవేళలా మాపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘ వ్యవస్థాపకుడు ఎలగందుల నారాయణ, పద్మశాలి కులస్థులు దోమల శేఖరయ్య, మామిడి రమాకాంతం, సిరిమల్లె రమేష్, చిలువేరు రమేష్,



రాచర్ల నరసయ్య, గౌరవ సలహాదారులు ఊరుకొండ ధనంజయ, జిల్లా నాయకులు చెన్నూరి కృష్ణ, చెన్నూరి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు బండారి వెంకన్న, బండారి శ్రీనివాస్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి దోమల మహేష్, ఉపాధ్యక్షులు సిరిమల్లె రాజు, సిరిమల్లె నాగరాజు, పరిష రాధాకృష్ణ, కమిటీ సభ్యులు జోగు సతీష్, కర్నాటి వెంకటరాజు, గోచికొండ సంజీవరావు, గోచికొండ ఈశ్వర రావు, రాహుల్ నేత, కుల సంఘం నాయకులు ఆడెపు సతీష్, రాయినర్సు, వంగర శంకర్, ఉమా, బైరి సుధాకర్, రామ్మూర్తి, పంతకాని రమేష్, రాధాకృష్ణ, మహిళా సంఘం నాయకులు గోచికొండ శ్రీదేవి, సిరిమల్లె పల్లవి, జడల విజయ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సామల రాధ, పేరాల విశాలక్ష్మీ, కర్నాటి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మట్టి అమ్మకాలు..

అనుమతి గోరంత,తోలకాలు కొండంత

నల్ల,తెల్ల మట్టి,ఇసుక అక్రమ రవాణాతో గ్రామాలలో హెూరెత్తుతున్న ట్రాక్టర్లు.

దుమ్ము,ధూళితో ప్రజలు సతమతం.. పట్టించుకోని అధికారులు

ముదిగొండ ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి)
మండలంలో ఇసుక అక్రమ రవాణాతోపాటు,చెరువుల మట్టి,తెల్ల మరస ద%శీ%దా జోరుగా కొనసాగుతుంది.ఇసుక, మట్టి అక్రమ రవాణాలతో గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్లు హెూరెత్తుతున్నాయి. డ్రైవర్లు ఆడియో రికార్డులను పెట్టుకొని అతి వేగంగా ట్రాక్టర్లను నడుపుతున్నారు,ట్రాక్టర్ల వేగానికి దుమ్ము, ధూళి లేసి ప్రజల నోట్లో,కళ్ళల్లో పడి ఇబ్బందులు



పడుతున్నారు.మండలంలోని చెరువులలో ఉన్న నల్ల మట్టిని రైతులు పేరుతో కొందరు పొలాల్లోకి తోలుకునేందుకు నీటిపారుదల శాఖ నుండి అనుమతి తీసుకొని మట్టి మాఫియా, అక్రమదారులు,అక్రమ తోలకాలు చేస్తూ మట్టిని అమ్ముకుంటూ దండుకుంటున్నారు.అనుమతి గోరంత,తొలకాలు కొండంతగా చేస్తూ గ్రామాలలో అక్రమదారులు రెచ్చిపోతూ విచ్చలవిడిగా నల్ల,తెల్ల మట్టిని అక్రమ రవాణా చేస్తూ జోరుగా విక్రయిస్తున్నారు.మండలంలోని కట్టకూరు, ముదిగొండ, సువర్ణాపురం, చిరుమర్రి,పమ్మి మల్లన్నపాలెం,అమ్మపేట, కమలాపురం బాణాపురం గ్రామాలలో ఉన్న చెరువుల్లో జోరుగా చెరువు మట్టితో పాటు,తెల్ల మరసను ట్రాక్టర్లతో అక్రమ రవాణా చేస్తున్నారు.సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్టారా జ్యంగా మట్టి మాఫియా దందా యదేచ్ఛగా కొనసాగుతుంది.అధికారులు మామూలుగానే ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాత్రి,పగలు తేడా లేకుండా ఇసుక మాఫియాతోపాటు,మట్టి మాఫియా విచ్చలవిడిగా కొనసాగించడం విశేషం.ఇసుక అక్రమ రవాణాకు అనుమతులు అక్కర్లేదన్నట్టుగా ఇసుక మాఫియా వ్యవహరిస్తుంది.ప్రభుత్వ అధికారులు మాత్రం ఇసుక,మట్టి అక్రమ రవాణాలను నిర్మూలించడంలో ప్రేక్షకపాత్ర వహించడంతో అక్రమార్కులు మరింతగా రెచ్చిపోయి అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారులు అక్రమాలకు ఊతమి స్తున్నట్లు కనిపిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల స్పందించి మండలంలో జరుగుతున్న ఇసుక రవాణా తోపాటు, చెరువు మట్టి,అక్రమ తోలకాలను అరికట్టి అక్రమదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేశారు.

## పే బ్యాక్ టు సొసైటీ , అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డా" బాబు రత్నాకర్ కి ఘన సన్మానం.

ఖమ్మం ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి.
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ వైద్యుల సంఘానికి మెడికల్ కళాశాలకి అసిస్టెన్స్ ప్రొఫెసర్ గా మరియు ప్రభుత్వ మాతా శిశు వైద్యశాల సూపరింటెండెంట్ గా సేవల%శీ%దిస్తూ డా" బుంగా బాబు రత్నాకర్ వారి సంఘానికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంగా పే బ్యాక్ టు సొసైటీ మరియు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది . ఈ సందర్భముగా పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు , కనకయ్య , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు గుంతేటి విరభద్రం , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ లు మాట్లాడుతూ... పూలె అంబేద్కర్



ఆశయాల కనుగుణంగా నిరంతరం పేదలకు వైద్యం అందించుతూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందారని , అలాగే ఇప్పుడు అధ్యక్షునిగా ఎన్నికైన నేటి నుండి ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల వైద్యం మారుమూల గ్రామాల్లలోని పేదలకు అందేలా కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్ , కందుల విజయ్ , దాసరి శ్రీనివాస్ , కామా ప్రభాకర్ , కళాకారుడు పాగి వెంకన్న , జమ్మి జైపాల్ జి సాయిబాబు , బి మోహన్ రావు , జర్నలిస్ట్ పాగ యోన మిన్ను తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్రస్థాయిలోర్యాంక్ సాధించిన గోవర్ధన్

సన్మానించిన శాంతినగర్ పెద్దలు

కల్లూరు ఏప్రిల్28(ప్రజా జ్యోతి):
మేజర్ గ్రామపంచాయతీ శాంతినగర్ కు చెందిన ఖమ్మంపాటి నాగరాజు కుమారు గోవర్ధన్ ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470కి 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్ సాధించారు.విషయం తెలుసుకున్న శాంతినగర్ పెద్దలు శనివారం సాయంత్రం శాంతినగర్



కమ్యూనిటీ హాల్ నందు ర్యాంకు సాధించిన విద్యార్థి గోవర్ధన్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించి శాంతినగర్ గుర్తింపు తెచ్చిన గోవర్ధన్ అభినందించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కూడా మంచి మార్కులు సాధించి రాష్ట్రా స్థాయి ర్యాంక్ సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని గోవర్ధనకు సూచించారు. శాంతినగర్ యువకులు గోవర్ధన్ ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి నగర్ పెద్దలు ఖమ్మంపాటి పుల్లారావు( మాజీ ఎంపీటీసీ), వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,మాజీ వార్డు సభ్యులు వెంగళ పెంటయ్య,పాస్టర్ జీవన్ కుమార్,ఖమ్మంపాటి నాగేశ్వరరావు (పంచాయతీ కార్యదర్శి), కిన్నెర ఆనందరావు, మల్లాది రాము, కంభంపాటి బాబురావు,నడ్డి వెంకటేశ్వర్లు,తేళ్ళూరి భాస్కరరావు, ఖమ్మంపాటి నాగేశ్వరావు,కొరకొప్పు ప్రసాద్, ఖమ్మంపాటి అప్పలస్వామి,కిన్నెర యాకోబు,జొన్నలగడ్డ కుమారి, కెజియా,గోవర్ధన్ తండ్రి నాగరాజు,బాబాయి వెంకటేష్, కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా పగడాల మంజుల

కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:
మే 13న జరగబోవు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గపు ఎన్నికల కోఆర్డినేటర్‌గా సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి కి చెందిన పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల నియమితుల్కెనారు. దీనికి సంబంధించి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ పెసిడెంట్ బీ.మహేశ్‌కుమార్ గౌడ్ నుండి నియామక పత్రాలు ఆదివారం అందుకున్నారు. ఇల్లందు నియోజవర్గానికి పగడాల మంజులతో పాటు యన్నం శ్రీకాంత్ రెడ్డిలు కోఆర్డినేటర్లుగా వ్యవహరించనున్నారు.



ఈసందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ తనపై నమ్మకంతో కోఆర్డినేటర్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌లకు కృతజ్ఞతలుతెలిపారు. ఇల్లందు నియోజవర్గంలో నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకవస్తామని ఆమె పేర్కొన్నారు.

## పీఎఫ్ఐతో కాంగ్రెస్
# చేతులు కలిపింది

మొదటిపేజీ తరువాయి..

నవాబులు, సుల్తాన్ల అరాచకాలపై రాహుల్ మాట్లాడటం లేదని ఆరోపించారు. గతంలో రాజులు, మహరాజులు పేదల భూములను ఆక్రమించారని రాహుల్ ఆరోపించారని తెలిపారు. ఛత్రపతి శివాజీ, కిత్తూరు రాణి చన్నమ్మ వంటి వారిని కూడా రాహుల్ అవమానించారని అన్నారు. రాహుల్ నవాబులు, నిజాంలు, సుల్తానులు, బాద్‌షాలు చేసిన దౌర్జన్యాలపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలో శాంతిభద్రతల క్షీణించాయని మోదీ ఆరోపించారు. బెంగళూరు కేఫ్ పేలుడు ఘటనను కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకోలేదని విమర్శించారు. తొలుత గ్యాస్ సిలిండర్ పేలుడుగా కొట్టిపారేసిందని అన్నారు. వాయినాడ్ లో ఓట్లకోసం ఇదే కాంగ్రెస్ నిషేధిత టెర్రరిస్ట్ గ్రూపు పీఎఫ్ఐతో చేతులు కలిపిందని మోడీ విమర్శించారు. ఒక్క సీటులో గెలుపుకోసం టెర్రరిస్ట్ గ్రూపులకు కాంగ్రెస్ లొంగిపోయిందని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధినేత



రాహుల్ గాంధీని ప్రధాని మోదీ టార్గెట్ చేశారు. కాంగ్రెస్ యువరాజుకు మన రాజులు, చక్రవర్తుల కృషి గుర్తుండదని ప్రధాని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇంతమంది రాజులు, చక్రవర్తులపై మాట్లాడుతున్నారని, అయితే నవాబులు, చక్రవర్తులు, సుల్తానులపై ఒక్క మాట కూడా మాట్లాడే ధైర్యం వారికి లేదన్నారు. భారతదేశంలోని మహారాజు పేదల భూమిని లాక్కునేవాడని యువరాజు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను మోదీ తప్పుబట్టారు. వందలాది దేవాలయాలను కూల్చివేసి అపవిత్రం చేసిన ఔరంగజేబు దురాగతాలు కాంగ్రెస్‌కు గుర్తుండవన్నారు. ఈవీఎం సాకుతో దేశం పరువు తీసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ప్రధాని అన్నారు. వారందరికీ కోర్టు గట్టి ఝలక్ ఇచ్చింది. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేలా కాంగ్రెస్ పని చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజలు మానసికంగా ఆంగ్లేయుల బానిసత్వంతో బతుకుతున్నారు. కాంగ్రెస్ దేశ ప్రయోజనాలకు దూరమై, కుటుంబ ప్రయోజనాలతో చిక్కుకుపోయిందన్నారు ప్రధాని మోదీ. దీంతో పాటు ఆయన పదేళ్ళ ఎన్‌డీఏ ప్రభుత్వం సాధించిన విషయాలను వివరించారు. కర్ణాటకలో ఎక్కడికి వెళ్లినా ఒకే ఒక్క గొంతు వినిపించిందని, మరోసారి మోదీ ప్రభుత్వం. గత 10 ఏళ్లలో భారతదేశం శక్తివంతంగా మారిందని ప్రధాని అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య మాతగా గుర్తింపు పొందడం ప్రారంభించింది. పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. దేశం పురోగమిస్తున్నప్పుడు ప్రతి భారతీయుడు సంతోషిస్తాడని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

# హామీలు అమలు చేయకుంటే దిగిపో

మొదటిపేజీ తరువాయి..

అధికారంలోకి వస్తుందనో, రాహుల్ సమర్థ నాయకుడనో, సోనియాగాంధీ భారత్‌లో పుట్టిందనో, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామనో చెప్పి ఓట్లడిగే పరిస్థితిలో లేదని, అందుకే అసత్య ప్రచారం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు.వారు చేస్తున్న ప్రచారానికి సాక్ష్యాలు చూపాలని డిమాండ్ చేశారు. సిద్దిపేటలో అమిత్ షా మాటలను కాంగ్రెస్ మార్ఫింగ్ చేసిందని, దీనిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లను నీరుగార్చిందే కాంగ్రెస్ అని మండిపడ్డారు. మతపరమైన రిజర్వేషన్లను అమలు చేస్తూ బీసీలకు విద్య, వైద్యాన్ని అందకుండా చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గత పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉండలేకపోతుందని ఆరోపించారు. మేము మా కుటుంబం మాత్రమే దేశాన్ని పరిపాలించాలి అనే దుర్మార్గపు




ఆలోచనతో సోనియా గాంధీ ఉందని పేర్కొన్నారు. మరోవైపు.. రాహుల్ గాంధీ జోడో యాత్రను ప్రజలు పట్టించుకోలేదని అన్నారు. రాహుల్ గాంధీ చేసింది భారత్ జోడో యాత్ర కాదు తోడో యాత్ర అని విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ యాత్ర చేసిన దగ్గర కాంగ్రెస్ నాయకులు పార్టీని వదిలి వెళ్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ పాలనకు, బీజేపీకి నక్కకు నాగ లోకానికి ఉన్న తేడా కనిపిస్తుందని కిషన్ రెడ్డి ఆరోపించారు. మోడీ పాలన ఎటువంటి విమర్శలు చేయడానికి కారణం లేకుండా ఉందని పేర్కొన్నారు. బీజేపీ ఎజెండా ఎంటో మేము చెప్పాలి కానీ కాంగ్రెస్ వాళ్లు చెబుతున్నారన్నారు. రిజర్వేషన్స్ ను రద్దు చేస్తున్నామని కాంగ్రెస్ అబద్దపు ప్రచారం చేస్తుందని.. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అని గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేశారు.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అనడానికి ఒక్క సాక్ష్యం చూపించు రేవంత్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ ప్రచారం చేస్తున్న రిజర్వేషన్స్ రద్దు అనేది ఈ దశాబ్దంలోనే పెద్ద అబద్ధం అని కిషన్ రెడ్డి చెప్పారు.తెలంగాణలో బీసీ రిజర్వేషన్స్ కు రాష్ట్ర ప్రభుత్వం గండి కొడుతుందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిగా ప్రకటిస్తే.. అడ్డుకోవడానికి ప్రయత్నించారన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ప్రధాని చేసిన ఘనత బీజేపీదని తెలిపారు. రాహుల్ గాంధీ ఆశలు నిరాశలు అయ్యాయి.. కాంగ్రెస్ కాళ్ల కింద భూమి కదులుతుందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు అనేక కల్పితాలు సృష్టించి.. కళ్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. బీసీ కమిషన్ కు రాజ్యాంగబద్ధమైన అధికారాలు కల్పించి.. బీసీలకు గౌరవం పెంచామని కిషన్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి దమ్ముంటే ఇచ్చిన హామీలు నెరవేర్చు.. లేకపోతే దిగిపో అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# శివంపేట్ లో మాజీ మంత్రి హరీష్ రావు రోడ్ షో

### వరి కొనుగోలులో తరుగు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లల్లో తరుగు పెట్టాలి: హరీష్ రావు
### సేవ చేసే అవకాశం కల్పించండి: బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి : వరి కొనుగోలులో తరుగు పెడుతున్న కాంగ్రెస్ పడుతున్నారు.కేసిఆర్ పరిపాలన లో సంక్షేమం , అభివృద్ధి అందరికీ అందిందని ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు .హామీల అమలు కోసం అసెంబ్లీ లో గట్టిగా కొట్లడాలంటే ముస్లిం లను దొఖ చేశాడు. క్యాబినెట్ లో ఒక్క మైనార్టీ కుడా మంత్రి పదవి ఇవ్వ లేదన్నారు






పార్టీకి ఓట్లల్లో తరుగు పెట్టాలన్న హరీష్ రావు, శివంపేట మండల కేంద్రంలో ఆదివారం రాత్రి పది గంటలకు మాజీ మంత్రి హరీష్ రావు,స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,చంద్ర గౌడ్,రమణ గౌడ్,జడ్పిటిసి మహేష్ గుప్తా,ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,శివంపేట మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కలిసి మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటట్రామి రెడ్డి కి మద్దతుగా శివంపేట మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు,ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉద్దెర మాటలు చెప్పడం తప్ప ...జనాలను ఉద్దరించింది లేదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ నీ నమ్మి ఓట్లు వేస్తే ప్రజలను నట్టేట ముంచారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలన లో అన్ని వర్గాల వారు గోస తెలిపారు.కాంగ్రెస్ వాళ్ళు రాగానే కరెంట్ కోతలు, మోటర్ కాలుడు స్టార్ట్ ఐనదన్నారు .పదేళ్ళ బీజేపీ పాలన లో ప్రజల కోసం చేసింది ఏమీలేదని దుయ్యాబట్టారు .బీజేపీ ప్రభుత్వం ధరలు పెంచి ప్రజలపై భారం మోపింది తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు.కాంగ్రెస్ పార్టీ మెడలు వంచేది కేవలం బి అర్ ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.హామీల అమలు కోసం అసెంబ్లీ లో కాంగ్రెస్ ప్రభుత్వంను నిలదీస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారిని మోసం చేసింది.రాజీనామా విషయం లో రేవంత్ రెడ్డి తోక ముడిచి పారిపోయిండని ఏద్దేవా చేశారు.రైతులకు 500 బోనస్ ఇస్తామని చెప్పి మాట తప్పారు.వరి కొనుగోలులో తరుగు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లల్లో తరుగు పెట్టాలని కోరారు.కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ బి అర్ ఎస్ పార్టీ గెలిపించాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి కీ పరిపాలన చేతగాక తిట్ల పురాణం మొదలు పెట్టాడని విమర్శించారు .తెలంగాణ ప్రజలకు కేసీఆరే శ్రీ రామ రక్ష అన్నారు.కాంగ్రెస్ వాళ్ళు కొత్త జిల్లాలను తక్కువ చేయడానికి కమిషన్ వేస్తారట.కొత్త జిల్లాలను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ నీ ఓడించాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ పాలన ధరలు పెరిగాయి.కాంగ్రెస్, బీజేపీ పార్టీ లను ఓడించి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు.బీడీ కార్మికులకు కుడా బీజేపీ ప్రభుత్వం జివెస్టి విధించిందన్నారు . పుర్రె గుర్తు పెట్టీ కాంగ్రెస్ పార్టీ బీడి కార్మికులను ముంచింది.కానీ బీడీ కార్మికులను అదుకున్నది కేవలం కేసిఆర్ మాత్రమేనన్నారు.రేవంత్ రెడ్డి .మెదక్ ఎంపీ గా బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి గెలిపించాలని కోరారు.

**సేవ చేసే అవకాశం కల్పించండి: అభ్యర్థి వెంకట్రాంరెడ్డి**

మెదక్ పార్లమెంటు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిం చాలని అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కోరారు.బీజేపీ పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు ను దుబ్బాక ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారన్నారు . మెదక్ ప్రాంత అభివృద్ధి కోసం పార్లమెంట్ లో పోరాటం చేస్తా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువత కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పిస్తానన్నారు. ట్రస్టు ను ఏర్పాటు చేసి నిరుపేదల పిల్లల చదువుల కోసం ఫీజులు కట్టి సహాయం చేస్తానన్నారు .రోడ్ షోలో ఏకె గంగాధర్ రావు తదితరులు ఉన్నారు.

# గల్లీకో బెల్ట్..!

- యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ
- తాగుండ్రి.... ఊగుండ్రి.. బెల్ట్ షాపుల జోలికి రాము?
- నెలసరి అమ్యమ్యాలే మాకు ముఖ్యం
- జోరుగా ఆటో, బైక్‌లపై తరలిపోతున్న మద్యం
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సివిల్ పోలీసులు,ఎక్సైజ్ అధికారులు
- ఎన్నికల కోడ్ బెల్ట్ షాపులకు వర్తించదా?








తుంగతుర్తి.. ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన కానీ తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో యదేచ్ఛగా గ్రామాల్లో బెల్ట్ షాపులు ఎక్సైజ్ అధికారుల అండదండలతో నిర్వహిస్తున్నారు. తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆరు మండలాల్లోని ప్రతి గ్రామంలో గల్లీకొక బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నా వాటిని అరికట్టాల్సిన ఎక్సైజ్ మరియు సివిల్ పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో గుస్సగుస్స లు వినిపిస్తున్నాయి.దీంతో గ్రామాల్లోని బెల్ట్ షాపులు వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా మారింది. ఎన్నికల పుణ్యమా అని మండల కేంద్రాల్లోని వైన్ షాప్ ల నుండి మధ్యాహ్నం బహిరంగంగానే ఆటోలలో ద్విచక్ర వాహనాలపై తమ తమ గ్రామాలకు తరలించి ఒక్కో బాటిల్ పై 50 నుండి 100 రూపాయలు ఎమ్మార్పీ రేట్ల కంటే అదనంగా విక్రయించి బెల్ట్ షాపు యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎన్నికల కోడ్ అమల్లో ఉందా లేదా అనే అనుమానం కలుగుతుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వైన్స్ షాపుల నుండి పట్టణంలోని బెల్ట్ షాపులకు ఆటో, బైకుల ద్వారా యధేచ్ఛగా మద్యం సరఫరా చేస్తూ మారుమూల ప్రాంతాల్లో కూడా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు.అన్ని విషయాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేస్తున్న అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ లోపాయి కారంగా బెల్ట్ షాపు యాజమాన్యానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరంతరం నిఘా ఉన్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎన్నికల డ్యూటీలో గస్తీ కాస్తున్నా ఇంత ఈజీగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా అవుతుందని..?పట్టణంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు.పట్టణ ప్రాంతాల్లో దాదాపు ప్రతి కిరాణా షాపు, కల్లు దుకాణం, షోడా షాపులు ఒక బెల్ట్ షాపుగా మారి ఎమ్మార్పీ ధరలకు మార్కెట్లో దొరకాల్సిన మద్యాన్ని రూ.20నుండి రూ. 50 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్న ఎవరూ నోరు మెదపకుండా చోద్యం చూస్తూ ఉండిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి అడపాదడపా ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నారు. కానీ అందరికీ తెలిసే అధికారికంగా బెల్ట్ దందా జోరుగా నడుస్తుందని మద్యం ప్రియులే బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు.సూర్యాపేట ఎక్సైజ్ శాఖ పరిధిలో పట్టణంలోని అన్ని బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది. బెల్ట్స్ షాపుల దందాను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు, పట్టణ పోలీసులు వైన్స్, బెల్ట్ షాపు యాజమాన్యం ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల కోడ్ పుణ్యమా అని పట్టణ ప్రాంతాల్లో బెల్ట్ దందా లాభసాటిగా ఉండడంతో గతంలో కేవలం కిరాణా షాపులు మాత్రమే నిర్వహించేవారు కూడా నిబంధనలకు విరుద్ధంగా వార్డులలోని కిరాణా షాపుల్లో శీతల పానీయాలకు తోడుగా కొత్తగా బెల్ట్ దందా షురూ చేయడం గమనార్హం. పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులో బ్రాండెడ్ మద్యం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎంతైనా దొరుకుతుందంటే ఆశ్చర్య పడాల్సిన పనిలేదు.యువత మద్యానికి బానిసలుగా మారి తాగిన మైకంలో గొడవలకు దారితిస్తున్నాయని బెల్టు దుకాణాల మధ్య ఉన్న ఇండ్ల యజమానులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న చర్యలు మాత్రం సున్నాఅని అంటున్నారు.ఇళ్ల మధ్యలోనే బెల్ట్ దందా కొనసాగడంతో మహిళలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా పట్టించుకోక పోవడంతో అధికారుల అండదండలతో కొనసాగుతున్నాయనేది ప్రధానంగా వినిపిస్తున్నమాట. దీనితో అసలు ఇక్కడ ఎన్నికల కోడ్ అమలులో ఉందా లేదా అనేది అర్థం కావడం లేదని సామాన్యులు సైతం వాపోతు న్నారు. అదే అదునుగా భావించిన రాజకీయ నాయకులు మద్యం మత్తులో ప్రజలను మభ్యపెట్టి ఓట్లకు గాలం వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు సజావుగా జరగాలంటే బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని కోరుతున్నారు.

## శంషాబాద్ విమానాశ్రయం రన్‌వేపై చిరుత కలకలం

మొదటిపేజీ తరువాయి..


ఫారెస్ట్ అధికారులు ముందుగా సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా విమానాశ్రయ పరిసరాలను పరిశీలించారు.శంషాబాద్ విమానాశ్రయ పరిసరాల్లో కనిపించింది. చిరుతపులా..? లేదంటే అడవి పిల్లి సంచరిస్తుందా..? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు అధికారులు. అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. కాగా, గతంలో కూడా అడవి పిల్లి సంచరించడంతో చిరుత అనుకొని ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. అటవీ శాఖ అధికారులు విచారణ వేగవంతం చేసి అనుమానాలను నివృత్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో కూడా ఒక చిరుత పులి ఎయిర్ పోర్టు గోడ దూకి వెళ్లిన ఘటన అక్కడ సీసీటీవీ కెమెరాల్లో రికార్డయింది. ఫారెస్ట్ అధికారుల సహాయంతో దానిని పట్టుకోడానికి ఎయిర్‌పోర్ట్ సిబ్బంది ప్రత్యేక బోన్లు ఏర్పాటు చేసి గాలించారు. ఎయిర్ పోర్ట్ గోడ దూకి పెద్ద గోల్కొండ, బహదూర్ గూడ వైపు చిరుత వెళ్తున్నట్లుగా వీడియోలో కనిపించింది. అప్పటి ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. తాజాగా ఇప్పుడు మరోమారు శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిసరాల్లో చిరుత సంచారం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది.



# రైతులకు భరోసా ఏది?

మొదటిపేజీ తరువాయి..

.. అప్పులు తీర్చి..మళ్లీ కొత్త పంటలు వేద్దామన్న ఆలోచనతో సాగుతున్న తరుణంలో గాలివాన దొంగదెబ్బతీసింది. కొన్నిచోట్ల అకాల వర్షాలు రైతులను కోలుకోకుండా చేశాయి. మరికొన్ని చోట్ల కరువు వెక్కిరించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. చేతికొచ్చిన పంటలు నాశనం అయ్యాయని ఆందోళన లకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట.. చేతికొచ్చే సమయంలో నేలపాలవుతుండంపై అన్నదాతలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సమయంలోనే ప్రభుత్వం పెద్ద మనసు చేసుకోవాలి. ఉదారంగా సాయం ప్రకటించాలి. నష్టాల అంచనాలతో కాలక్షేపం చేయకుండా... కాలయాపన జరక్కుండా అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపాలి. జిల్లాల వారీగా పంటనష్టాలను తక్షణం లెక్కలు వేయాలి. గ్రామాల వారీగా పంట నష్టాలను గుర్తించాలి. రైతులకు భరోసా ఇవ్వాలి. అధైర్య పడకుండా చూడాలి. సమీక్షలతో కాకుండా చేయూతతో వారిని అక్కున చేర్చుకోవాలి. కానీ ఎన్నికల కాలం కావడంతో వారి దిక్కు చూసిన వారు తక్కువే. ఏ రైతును కదిలించినా కన్నీళ్ళే వస్తున్నాయి.. కళ్ల ముందే ధాన్యం మాయమైతే ఏమీ చేయలేని నిస్సహాయుడిగా నిలిచిపోయాడు. నోటికాడికి వచ్చిన పంట... చేతికి రాకపోవడంతో లబోదిబోమంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్న, వరి, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వివిధ జిల్లాల్లో కురిసిన అకాల వర్షం అన్నదాతను ఆగం జేసింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకుందామనే ఆశతో ఎదురు చూసిన అన్నదాతను కోలుకోలేని దెబ్బతీశాయి. కేంద్రం కూడా ఉదారంగా సాయం అందించాలి. అవసరమైతే నష్టపోయిన రైతుల జాబితా తెప్పించుకుని నేరుగా వారికి పంటనష్ట పరిహారం చెల్లించాలి. ఇందుకోసం ఎంత ఖర్చయినా వెనకడకుండా..అవసరమైతే రైతులకు ఉన్న బ్యాంక్ రుణాలను కూడా మాఫీ చేయాలి. దీనిపై రాష్ట్రాలు, కేంద్రం కలసి తక్షణం ఆదుకునే ప్రయత్నాలు చేయాలి.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967